

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 19 మార్చి 2026 16 పేజీలు


## వేములవాడ మాజీ SHOపై
# ఏసీబీ దాడులు
- రూ.20 లక్షల నగదు స్వాధీనం, ఇద్దరు అరెస్టు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

(వివరాలు లోపలి పేజిల్లో)

## నవ వసంతానికి నాంది..
# కొత్త సంవత్సరానికి పునాది
## - నేడు “పరాభవ నామ ఉగాది” పండుగ

సూర్య,రాయికల్

కోకిల కిలకిల రాగాలు,లేత మామిడి చిగురులు, మల్లెల సుగంధాలు,వేపపూత పరిమళాల మధ్య ప్రకృతి అంత తనను తాను కొత్తగా ముస్తాబు చేసుకునే అద్భుతమైన కాలం ఉగాది సమయం . తెలుగువారికి ఇదే తొలి పండుగ.. సరికొత్త సంవత్సరానికి మధురమైన నాంది.నేడే సంరంబాల వేడుక.. పరాభవ నామ ఉగాది 8లో








## అప్పుల బాధతో కొడుకు ఆత్మహత్య
- కొడుకు మరణాన్ని తట్టుకోలేక గుండెపోటుతో తల్లి మృతి

సూర్య జగిత్యాల ప్రతినిధి

(వివరాలు లోపలి పేజిల్లో)

















## కరీంనగర్ టూ టౌన్ ఎస్సై భార్య ఆత్మహత్య

సూర్య కరీంనగర్ ప్రతినిధి

(వివరాలు లోపలి పేజిల్లో)










# మొక్కజొన్న రైతుల పరిస్థితేంటి?

## - డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వసతులు కల్పించరా? - మండలిలో ఎమ్మెల్సీ ఎల్. రమణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రవాణా సౌకర్యాలు మౌలిక వసతులు రైతుల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు,ఆటో డ్రైవర్లకు ఏడాదికి 12వేలు ఎప్పుడూ ఇస్తారు అని శాసనమండలి సభలో ఎమ్మెల్సీ ఎల్ రమణ గళం విప్పారు. బుధవారం శాసనమండలి సమావేశంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం జగిత్యాల పట్టణంలో గత ప్రభుత్వం నిరుపేద లందరికీ పక్కా ఇండ్లు ఉండాలని ఉద్దేశించి మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో పేద ప్రజలందరిని ఉద్దేశించి డబుల్ బెడ్రూమ్ ఇండ్లను నిర్మించడం జరిగింది. దానిలో భాగంగా జగిత్యాలకు అతి చేరువలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా జగిత్యాల పట్టణంలో డబుల్ బెడ్రూంలో ఇళ్లను నిర్మించడం జరిగింది. కానీ ఈ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌లో నివసిస్తున్న ప్రజలకు ఇప్పటివరకు వారికి సరియైన మౌలిక వసతులు రవాణా సౌకర్యాలు లేకపోవడం చాలా బాధాకరం. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ బూత్ లేకపోవడం వల్ల అక్కడ నివసిస్తున్న ప్రజలు ఓటు వేయడానికి కూడా రావడానికి ఇబ్బంది పడడం జరిగింది. కావున నూకపెల్లి డబుల్ బెడ్ రూమ్ అర్బన్ కాలనీ వాసులకు త్రాగునీరు, డప్పింగ్ యాడ్ సమస్యతో చర్మవ్యాధుల సమస్యలు అనారోగ్యాల బారిన పడుతున్నా రని మౌలిక వసతులు రవాణా సౌకర్యాలు కల్పిం చాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటు వంటి మహిళలకు బస్సు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం సంతోషం కానీ ప్రభుత్వం స్వయంగా చెప్పిన, హామీ ఇచ్చిన విషయాలకు అనుగుణంగా ఆటో డ్రైవర్లకు,ఆటో ఓనర్లకు సంవత్సరానికి గాను 12వేల రూపాయలు ఇస్తా అని అన్నారు. అది ఎప్పుడూ ఇస్తారు ఎప్పుడూ మొదలు పెట్టిస్తారు? మహిళలకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం కల్పించడంతో మగవారికి బస్సు రవాణా ఛార్జీలు పెంచడమైనది దాని వివరాలు తెలుపగలరు అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలోని రాయికల్, సారంగాపూర్ మండలాల్లో మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ఇటీవల వడగళ్ల వానలకు రైతుల పంట నష్టానికి కారణమైనది కావున వెంటనే ప్రభుత్వం రైతుల పంట నష్టానికి కారణం కాకుండా రైతులకు పంటను విక్రయిం చుకోవడానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని ఎమ్మెల్సీ ఎల్ రమణ శాసన మండలి సభలో స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు కల్పించండి

## - అసెంబ్లీలోఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

## - రెండున్నరేళ్లుగా చెబుతున్న స్పందన కరువు - ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి

**సూర్య మెట్‌పల్లి**

కోరుట్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు కల్పించాలని. కనీస వసతులు లేక ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలపై మాట్లాడారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరికరాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఆసుపత్రిలో జనరల్, ఈ ఎన్ టి. సర్జన్‌లు ఉన్నప్పటికీ సరైన పరికరాలు లేకపోవడంతో పేద ప్రజలు వైద్యానికి ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి పాత భవనం శిథిలవస్థకు చేరుకొని కూలెందుకు సిద్ధంగా ఉన్నదని బిఆర్ఎస్ హయాంలో ముఖ్య మంత్రి కేసీఆర్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో నూతన భవన నిర్మాణం దాదాపుగా 99 శాతం పూర్తయిందని ఇంకా పది శాతం మాత్రమే పూర్తి కావాల్సి ఉన్న దని పది శాత నిర్మాణానికి నిధులు మంజూరు చేసి భవన నిర్మాణం పూర్తి చేయాలని గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదని. కోరుట్ల నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వం వివక్ష చూపించకుండా. ఆసుపత్రుల్లో వసతులు కల్పించి. మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.



## శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఎముకల బలపరీక్ష శిబిరం

**సూర్యరాయికల్**



రాయికల్ మండలం లోని మైతాపూర్ గ్రామంలో రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ సత్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ శ్వేత ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఎముకల బలపరీక్ష శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ శిబిరానికి గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, 12 మంది వార్డు సభ్యులు, ఆర్ఎంపీ వైద్యులు సమీర్, గంగాధర్, రామకృష్ణ, దేశవేణి శ్రీను, పాలడుగు లింగారెడ్డి, గ్రామ నాయకులు గన్నె రాజిరెడ్డి,స్వామి రెడ్డి, బొమ్మెన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి సిద్ధమైన పంచాయితీ కారోబార్ల ముందస్తు అరెస్ట్

**సూర్య కోరుట్ల రూరల్**



ఛలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా కోరుట్ల మండల కారోభర్ల నీ ముందస్తు అరెస్టు చెయ్యడం జరిగింది, గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను పంచాయతీ నిధుల ద్వారా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2వ తేదీన ఇచ్చిన సర్క్యులర్‌ను రద్దు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని,సిబ్బంది అందరినీ రెండవపి.ఆర్.సి పరిధిలోకి తీసుకురావాలని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో సందర్భంగా జీవో నెంబర్ 51నీ సవరించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు కోరుతూ తీర్మానం చేయాలని, 2011 జనాభా ప్రాతిపాదికన కాకుండా ఆన్‌లైన్‌లో నమోదు కానీ వారిపేర్లను తక్షణమే నమోదు చేయాలని, కారోబారు, బిల్లు కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని మార్చి నెల గడిస్తే నాలుగు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే ప్రభుత్వం నుండి గ్రాంటు విడుదల చేయాలని ఇన్సూరెన్స్ పి.ఎఫ్, బీమా అమలు చేయుటకు, 10 వ తరగతి అర్హత అనుభవాలు ఉన్న సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ, గ్రామాలలో ప్రతి నిత్యం ప్రతి రోజు ప్రజలకు అత్యవసర సేవలు అందించే ఈ పేద దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన ఈ కార్మికుల సమస్యలపై తమరు జోక్యం చేసుకొని పంచాయతీ ఉద్యోగ కార్మికుల సేవలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరడమైనది. అధ్యక్షులు వనతడుపుల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అచ్చ ప్రమోద్, వెంకట్, రమేష్, అశోక్, రాజేష్ మండల కారోభర్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీఈ హై స్కూల్, ఆక్స్ఫర్డ్ హైస్కూల్ పరీక్ష కేంద్రాలను సందర్శించి, పరీక్షల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల ప్రకారం నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, తహసీల్దార్ రామ్మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి జ్ఞానమందిర అభివృద్ధికి సహకారమందిస్తా

### - జగిత్యాల బల్దియా చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ఆధ్యాత్మిక సేవలో పునీతమవుతున్న శ్రీ విశ్వ గాయత్రి పరివార్ సేవలు అభినందనీయమని జగిత్యాల బల్దియా చైర్మన్ సమిడ్ల వాణి శ్రీనివాస్ కొనియాడారు. బుధవారం శ్రీ విశ్వ గాయత్రి పరివార్ గురూజీ అశోక్ గుప్తా పర్యవేక్షణలో కొమురవెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమావాస్య గాయత్రి మహా యజ్ఞంలో చైర్మన్ వాణి శ్రీనివాస్, మహిళ కౌన్సిలర్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నూతనం గా ఎన్నికైన చైర్మన్ కౌన్సిలర్లను వేద ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కళాశ్రీ గుండేటి రాజు, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, గాయకుడు తెల్ల మురళి మధు, కౌన్సిలర్లు దయాల చంద్ర కళ శంకర్, బొల్లారపు స్వప్న, బడుగు పద్మ రాజేందర్, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, నాగరాజు, అరవ లక్ష్మీ రాజు, నాగభూషణం, ఎల్లా గంగారాజం, నాగేంద్ర చారి, అమర్నాథ్, మల్లేశం, కొమురవెల్లి లక్ష్మీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా సబ్సిడీ సిలిండర్లు వినియోగిస్తున్న 17 మందపై కేసు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని వివిధ హోటళ్లు, రెస్టారెంట్లలో జిల్లా పౌరసరఫరాల కార్యాలయ సిబ్బంది బుధవారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్న గృహ వినియోగ (డొమెస్టిక్) వంటగ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారనే సమాచారంతో, అధికారులు ఈ ముందస్తు దాడులు చేపట్టారు.ఈ తనిఖీల్లోభాగంగా పట్టణంలోని వివిధ హోటల్‌లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న 17 మందిపై 6-ఎ కేసు నమోదు చేసి వెంటనే అట్టి (డొమెస్టిక్) వంటగ్యాస్ సిలిండర్లను సీజ్ చేశారు. ఈ తనిఖీలో భాగంగా సహాయ పౌరసరఫరాల అధికారి పౌరసరఫరాల నాయబ్ తహసిల్దార్లు, పౌర సరఫరాల ఇనస్పెక్టర్లు పాల్గొన్నారు. వాణిజ్య అవసరాలకు సబ్సిడీపై వచ్చే గృహ వినియోగ సిలిండర్లను వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని అధికారులు ఈ సందర్భంగా వ్యాపారులను హెచ్చరించారు.

# లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలి

**- వ్యవసాయం, విద్య, గృహ నిర్మాణం, మహిళా సంఘాలకు, ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలకు రుణాలు మంజూరు చేయాలి**

**- డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో చైర్ పర్సన్ కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలోని అన్ని బ్యాంకులు ప్రభుత్వ లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశాన్ని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. ముందుగా వ్యవసాయ, గృహ, విద్య రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్వానిధి అమలు, పురోగతి పై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలోని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు.



వ్యవసాయ, విద్య, ఇతర రుణాల లక్ష్యం 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలకు రుణం ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంక్ ల్లో వినియోగంలో లేని ప్రభుత్వ ఖాతాల వివరాలు తెలుపాలని, కేవైసీ అప్డేట్ చేయించాలని సూచించారు. ఆర్ సేథీ ఆధ్వర్యంలో ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారో ఆరా తీశారు. వివిధ శాఖలు, పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇవ్వాలని, స్వయం ఉపాధి పొందేలా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు ఇస్తున్న రుణాలపై సమీక్ష చేశారు. మహిళలు తీసుకుంటున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకులలో అందించే సేవలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఎల్డీఎం మల్లికార్జున రావు, ఆర్బీఐ ఏజీఎం రాములు సబావత్, నాబార్డ్ డీడీఎం దిలీప్, యూబీఐ ఏజీఎం సురేష్ కుమార్, టీజీబీ ఆర్ ఎం రాజ నరేంద్ర, డీఆర్డీఓ గీత, డీపీహెచ్ఓ రవీందర్ రెడ్డి, డీపీఓ అఫ్జల్ బేగం,ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాధితుల వద్దకే పోలీసులు-సంఘటనా స్థలంలోనే 'ఎఫ్ఐఆర్'

**- రాజన్న సిరిసిల్ల జిల్లాలో 'ఆన్సైట్ ఎఫ్ఐఆర్' సేవల ప్రారంభం**

**- ఇప్పటికే 12 కేసులు నమోదు - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజలకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన పోలీస్ సేవలు అందించే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ వినూత్న అడుగు వేసింది. బాధితులు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, నేరం జరిగిన ప్రదేశంలోనే కేసులు నమోదు చేసే "ఆన్సైట్ ఎఫ్ఐఆర్" విధానాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు.రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు ఈ నూతన విధానానికి శ్రీకారం చుట్టినట్లు ఎస్పీ తెలిపారు. నేరానికి గురైన తర్వాత శారీరకంగా, మానసికంగా ఎంతో ఇబ్బంది పడే బాధితులకు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగే భారం తప్పించాలన్నదే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ విధానం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని, ఇప్పటికే ఈ పద్ధతి ద్వారా జిల్లాలో 12 కేసులు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.



**- ఎలా పనిచేస్తుందంటే...**

బాధితులు నేరుగా గానీ లేదా 'డయల్ 100' ద్వారా గానీ సమాచారం ఇచ్చిన వెంటనే పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుంటారు. అక్కడే బాధితుల నుంచి ఫిర్యాదు స్వీకరించి, పోలీసుల వద్ద ఉండే ట్యాబ్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. రోడ్డు ప్రమాదాలు, గొడవలు జరిగినప్పుడు క్షతగాత్రులకు తక్షణ వైద్య సాయం అందిస్తూ ఆసుపత్రికి తరలించే బాధ్యతను కూడా తీసుకుంటారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, భార్యాభర్తల వివాదాలు, వేధింపులు, కొట్లాటలు, అనుమానాస్పద మృతి తదితర కేసులను ఈ విధానం ద్వారా స్పాట్‌లోనే నమోదు చేసే వెసులుబాటు ఉంటుంది. సాంకేతికతను వినియోగించుకుంటూ ప్రవేశపెట్టిన ఈ ఆన్సైట్ ఎఫ్ఐఆర్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం జరగడమే కాకుండా, పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆశాభావం వ్యక్తం చేశారు.



## వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్ - గంభీరావుపేట సీహెచ్‌సీని పరిశీలించిన కలెక్టర్**

**సూర్య గంభీరావుపేట**





రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో కలెక్టర్ బుధవారం పరిశీలించారు. పలువురు రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఏ సేవలు అందుబాటులో ఉన్నాయో వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇన్ పేషెంట్ వార్డులు, మందులు ఇచ్చే గది, స్టోర్ రూమ్, వ్యాక్సినేషన్ గది, ఎక్స్ రే గది, యునాని హాస్పిటల్, ఆసుపత్రి ఆవరణ అంతా పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని ఎంపీడీఓకు సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన మరమ్మత్తు పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా వైద్య అధికారి రజిత, డీసీ హెచ్ ఎస్ రవీందర్, సర్పంచ్ మల్లుగారి పద్మ,ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, డాక్టర్ సృజన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాత ఆర్అండ్ బి స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూమిలను ఉపయోగంలోకి తీసుకువచ్చేందుకు బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు.సిరిసిల్ల ప్రధాన రహదారిలో ఉన్న పాత ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌ను కలెక్టర్ పరిశీలించారు.భవిష్యత్తులో ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు నిర్మించాలో ఆలోచన చేయనున్నారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుధవారం ముందస్తు ఉగాది వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు షడ్రుచుల మేలవింపు ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ ఉగాది ప్రత్యేకత అయిన షడ్రుచుల సమ్మేళనం మాదిరి మానవ జీవితం కూడా అన్ని రకాల అనుభవాలతో ఉంటుందన్నారు. శ్రీ విశ్వావసునామ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులతో పాటు మంచి ఫలితాలు రావాలని కోరుకుంటూ నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ జల్‌గా తడగొండ

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండలో బుధవారం గ్రామసభ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో పలు అంశాలపై ఇట్టి సమావేశంలో చర్చించారు. తడగొండ గ్రామాన్ని హర్ ఘర్ జల్‌గా ఎంపిక చేసి సర్టిఫికెట్ అందజేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఇవ్వడం జరిగిందని సురక్షిత నీరు అందించడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమని ఆర్‌డబ్ల్యుఏ ఈఈ అభిషేక్ రావు, మిషన్ భగీరథ ఏఈ మధు అన్నారు. సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ చేపూరి వెంకటేష్, వార్డు సభ్యులు, కార్యదర్శి సుమలత ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిసీలకు లక్ష కోట్లు కేటాయించాలి

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర బడ్జెట్‌లో బీసీ వర్గాల కోసం కనీసం లక్ష కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో పెద్దఎత్తున హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను మోసం చేసిందని వారు తీవ్రంగా విమర్శించారు.హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక బీసీలను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు నిజమైన న్యాయం జరిగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండి పడ్డారు.ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బడ్జెట్‌లో బీసీలకు భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్,అరేవెల్లి వినయ్ కుమార్,నవీన్, విష్ణు,షాద్,శేఖర్,జమీర్,రమేష్,అజిత్,రాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాధా తెలిపారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని గురుకుల కళాశాలలో బుధవారం ఆమె ప్రకటన విడుదల చేశారు. మే 03, 2026న జరిగే ప్రవేశ పరీక్షకు ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పరీక్ష అనంతరం ప్రతిభ, రిజర్వేషన్ ద్వారా ఎంపిక చేస్తామన్నారు.

# అసంపూర్తి రోడ్డు పనులే శాపం...

## - డ్రైనేజీ లేక నిట్టనిలువునా మునిగిన నివాసాలు - నేలమట్టమైన మొక్కజొన్న పంట - ఆదుకోవాలని రైతుల వేడుకోలు

**సూర్య, వీణవంక**

హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రకృతి కన్నెర్ర జేసింది. వీణవంక మండలంలో తెల్లవారుజామున అకాల వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. కుండపోత వర్షానికి వీణవంక మండల కేంద్రం జలమయమైంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వరద నీరు ఇళ్లలోకి పోటెత్తింది. మరోవైపు, చేతికి వచ్చే తరుణంలో మొక్కజొన్న పంట నేలపాలు కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు.



**- ఇళ్లలోకి చేరిన వరద... అధికారుల నిర్లక్ష్యం...**



వీణవంక మండల కేంద్రంలో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కరీంనగర్ నుండి వీణవంక వరకు జరుగుతున్న ఫోర్-లేన్ రహదారి విస్తరణ పనులే ఇప్పుడు ప్రజల పాలిట శాపంగా మారాయి. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇరువైపులా సైడ్ డ్రైనేజీలు నిర్మించకపోవడంతో, రాత్రి కురిసిన భారీ వర్షానికి నీరు వెళ్లే దారి లేక నేరుగా ఇళ్లలోకి చొచ్చుకొచ్చింది. నిద్రలోనే ఇళ్లలోకి వరద రావడంతో సామాన్లన్నీ తడిసి ముద్దయ్యాయి. "అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు, వారి నిర్లక్ష్యం వల్లే మా బతుకులు రోడ్డున పడ్డాయి" అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- దెబ్బతిన్న పంటలు - రైతుల ఆవేదన...**

కేవలం ఇళ్లే కాకుండా, అకాల వడగండ్ల వాన అన్నదాతను నిలువునా ముంచేసింది. వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టమైంది. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి, పంట ఇంటికి వచ్చే సమయంలో ప్రకృతి ప్రకోపానికి గురికావడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఎకరాకు భారీగా నష్టం వాటిల్లిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్ట పరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు.



## బొమ్మ వెంకన్న గారు చేసిన సేవలు మరువరానివి

**- తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్**

**సూర్య కరీంనగర్**



మున్నూరు కాపు ముద్దుబిడ్డ, మాజీ శాసనసభ సభ్యులు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ 7 వ వర్ధంతి సందర్భంగా బుధవారం బొమ్మకల్‌లోని మున్నూరు కాపు వసతి గృహంలో స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ విగ్రహానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ పులమాలవేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులను ఒక తాటిపైకి తీసుకువచ్చిన ఘనత బొమ్మ వెంకన్నకు దక్కుతుందని, మున్నూరు కాపులు అందరూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు బొమ్మ వెంకన్న సేవలు మరువరావని వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. మున్నూరు కాపుల పేదల పెన్నిధి బొమ్మ వెంకన్న అని ప్రజా ప్రతినిధిగా ఎన్నో సంవత్సరాలు రాజకీయ జీవితంలో ప్రజల మన్నలు పొందారని ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడిన మహా నాయకుడు బొమ్మ వెంకన్నని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘశీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, కుల బాంధవులు పాల్గొన్నారు.

## వేసవి కార్యాచరణపై కరీంనగర్ సర్కిల్ రివ్యూ మీటింగ్

**సూర్య కరీంనగర్ టౌన్**

బుధవారం కరీంనగర్ సర్కిల్ సమావేశ మందిరంలో సర్కిల్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. రవీందర్ వేసవి కార్యాచరణ ప్రణాళికను త్వరగా పూర్తి చేయాలని ఏఈలు, ఏడీఈలకు ఆదేశించారు. పోల్ నెంబరింగ్ చేసి GIS ద్వారా డిజిటలైజేషన్ పూర్తి చేయాలని, వ్యవసాయ కనెక్షన్లు మరియు కొత్త మీటర్ కనెక్షన్లు 2-3 రోజుల్లో విడుదల చేయాలని సూచించారు. లైన్ పనులు, ట్రాన్స్‌ఫార్మర్ పనులు పూర్తైన వెంటనే వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయాలని తెలిపారు. ఎల్‌సీ (LC)లను ఆన్‌లైన్‌లో తీసుకోవడం ద్వారా సిబ్బంది భద్రతను మెరుగుపరచాలని, ప్రమాదాలను నివారించాలని సూచించారు. ప్రజాబాట కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను అదే రోజే పరిష్కరించాలని ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్లు తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని, 11KV, 33KV ఇంటర్‌లింకింగ్ లైన్లను త్వరగా పూర్తి చేసి వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని తెలిపారు. 1912 కాల్ సెంటర్ మరియు వాట్సాప్ చాట్‌బాట్ (7901628348) ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో DEలు, SAO, AOs, AAOs, ADEలు, AEలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపిక

**సూర్య కరీంనగర్**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 17, అండర్ 19 మెన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రతిభ కనబరిచిన బాక్సింగ్ క్రీడాకారులు బి సందీప్ స్పోర్ట్స్ స్కూల్, జి హరిహర, మద్దెల ఉమేష్ స్పోర్ట్స్ స్కూల్, పి భాను ప్రసాద్ స్పోర్ట్స్ స్కూల్, డి ప్రణయ్ తేజ స్పోర్ట్స్ స్కూల్ కే సాయి విగ్నేష్ కరీంనగర్, ఏం క్రిషెదు కుమార్ అండర్ 19 విభాగంలో ఎస్ శ్రీరామ్, శ్రవణ్, సిహెచ్ మణిదీప్, సుకుమార్, జి మోక్షిత్, కె వైభవ్ శ్రీహర్ష శ్రీ చైతన్య డిఫెన్స్, జి మహేశ్వర్ చారి అండర్ 17 విభాగంలో వి అక్షయ, డి కీర్తన పెద్దపెల్లి క్రీడాకారులు తేదీ 22.03.2024 నుంచి 24.03.26 వరకు షేక్ పెట్ హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనారు. కరీంనగర్ డివైస్ఓ శ్రీనివాస్ గౌడ్, టీజీవో డిస్టిక్ ప్రెసిడెంట్ మడిపల్లి కాళీ చరణ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి సత్యనారాయణ, కార్యదర్శులు కొత్తకొండ సంపత్ కుమార్, జాయింట్ సెక్రెటరీ బొల్లనేని అనిల్ కుమార్, బాక్సింగ్ బాధ్యులు జి మురళి, రామకృష్ణ, గోల్కొండ శ్రీరామ్, కోచ్ పృథ్వీరాజ్, శ్రీకాంత్ అభినందించినారు.

## రంజాన్ తోఫా అందజేత

**సూర్య కరీంనగర్ టౌన్**



రంజాన్ పండుగా సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున పేద ముస్లింలకు ఈద్ క తోఫా గిఫ్ట్ ప్యాక్‌లను 15 వ డివిజన్ శాంతినగర్ లో కాంగ్రెస్ జిల్లా మైనారిటీ కార్యదర్శి అజీం ఆధ్వర్యంలో పేద ముస్లిం లకు గిఫ్ట్ ప్యాక్ లు పంపిణీ చేయడం జరిగింది. 19 వ డివిజన్ సాలేనగర్ లొ నగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ చాంద్ ఆధ్వర్యంలొ పేద ముస్లిం మహిళల కు గిఫ్ట్ ప్యాక్‌లను పంచడం జరిగింది. 17, 18వ డివిజన్ కొత్తపల్లిలొ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ జిల్లా కార్యదర్శి ఎండీ ముజాహిద్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాక్‌లు పేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్ విచ్చేసి గిఫ్ట్ ప్యాక్‌లు పేదలకు పంపిణీ చేసి అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల పేదలకు అండగా ఉంటారని ముఖ్యంగా ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటారని ప్రతి పేద ముస్లిం పండుగా సుఖ సంతోషాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈద్ క తోఫా గిఫ్ట్ ప్యాక్ తెలంగాణ వ్యాప్తంగా ఇవ్వడం జరిగింది. వారికి జిల్లా కాంగ్రెస్ మైనారిటీల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెల్ ప్రెసిడెంట్ శ్రావణ్ నాయక్ డివిజన్ కార్పొరేటర్ పిట్టల జ్యోతి నూర్ జమీర్ వాజిద్ గడ్డం శ్రీను హనుమంత రెడ్డి ఖాజా ఖాన్ జి రమేష్ రాజ్ కుమార్ వాసు రాజు వికార్ సర్దార్ నేహాల్ అహ్మద్ కలిముద్దీన్ ఎండీ చాంద్ ఆరిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్‌లో అంగరంగ వైభవంగా ముందస్తు ఉగాది సంబరాలు

**సూర్య కరీంనగర్**



రేకుర్తి కరీంనగర్ లోని స్థానిక నినోస్ బ్లాక్‌లో ముందస్తు ఉగాది వేడుకలు వసంత లక్ష్మికి ఆహ్వానం పలుకుతూ అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టింది. ఈ సందర్భంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ..."మారుతున్న కాలంలో మన పండుగలను, వాటి పరమార్థాన్ని పిల్లలకు పరిచయం చేయడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశ్యం. "శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అందరికీ శుభం కలగాలని" ఆకాంక్షించారు. సాంప్రదాయబద్ధంగా తయారు చేసిన ఉగాది పచ్చడిని విద్యార్థులకు, అందించి పండుగ విశిష్టతను వివరించారు. నినోస్ బ్లాక్ మొత్తం మామిడి తోరణాలు, ముగ్గులతో ఒక పల్లెటూరి వాతావరణాన్ని తలపించింది.

## బోటనీ విభాగంలో ముందస్తు ఉగాది వేడుకలు

**సూర్య కరీంనగర్**



ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల బోటనీ విభాగంలో పరాభవ ఉగాది పండుగను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉప ప్రిన్సిపాల్ నితిన్ పాటక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విభాగాధిపతి ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో స్టాఫ్ క్లబ్ కార్యదర్శి మల్లారం శ్రీనివాస్, అధ్యాపకులు డా.రౌతు రాధాకృష్ణ, డా.పడాల తిరుపతి, డా.ఎం.డి. తాహిర్ హుస్సేన్, కె. కళా జ్యోతి, డా.బుంగా తిరుపతి, ఎం.డి. తాజుద్దీన్, ఎ. స్వరూప రాణి, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉగాది ప్రాముఖ్యతను వివరించగా, విద్యార్థులు ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా ఉగాది పచ్చడి పంచుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## టీకాలు వేయించండి.. పాడిని కాపాడండి

**- నల్లగొండ సర్పంచ్ జింక మారుతి**

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఆవులు, గేదెలు మరియు మూడు నెలల వయస్సు పైబడిన దూడలకు ఈ టీకాలను వేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జింక మారుతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు వచ్చే ప్రాణాంతక వ్యాధుల నివారణకు టీకాలు ఎంతో అవసరమని, పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పర్లపల్లి పశువైద్యాధికారి డాక్టర్ భారతి మాట్లాడుతూ..గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, టీకాలు వేయించడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, పశువైద్య సిబ్బంది శ్రీధర్, సుజాత, ఆనంద్, పశుమిత్రలు రేణుక, లిఖిత మరియు స్థానిక పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గీత కార్మికులకు కాటమ రక్ష కిట్ల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో గీత కార్మికులకు కాటమ రక్ష కిట్లను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కాటమ రక్ష కిట్లు గీత కార్మికులకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు తాళ్లపల్లి రమేష్ గౌడ్, పంజాల మనోజ్ గౌడ్, సొల్లు సునీత, బిసి వెల్ఫేర్, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కట్నం రక్కసికి బలైపోయిన యూట్యూబర్

## - గర్భిణి అని చూడకుండా గొంతు నులిమి హత్య

**సూర్య కోరుట్ల**

ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను అదనపు కట్నం కోసం అతికిరాతకంగా హత్య చేసిన ఘటన జగిత్యాల జిల్లాలో కలకలం రేపింది. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాధాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ యూట్యూబర్ గంధం వైష్ణవి (21), తన భర్త హరిబాబు చేతిలో దారుణంగా హత్యకు గురైంది. ఐదు నెలల గర్భిణి అని కూడా చూడకుండా కత్తితో దాడి చేసి, గొంతు నులిమి చంపడం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగించింది. పోలీసుల కథనం ప్రకారం.. యూట్యూబ్ వీడియోల ద్వారా పరిచయమైన చిత్తారి హరిబాబు, వైష్ణవి గత ఏడాది మే 29న ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహ సమయంలోనే రూ.5 లక్షల నగదు, రెండు గుంటల భూమిని కట్నంగా ఇచ్చారు. అయినప్పటికీ, మరికొంత అదనపు కట్నం తీసుకురావాలని హరిబాబు, అతని కుటుంబ సభ్యులు వైష్ణవిని నిరంతరం వేధింపులకు గురిచేసేవారు. మరో రూ.5 లక్షల కోసం హరిబాబు తల్లి, అన్నలు అతడిని వేధింపులకు ప్రేరేపించారని పోలీసులు గుర్తించారు.మార్చి 16వ తేదీ రాత్రి దంపతులిద్దరూ నిద్రకు వెళ్లిన తర్వాత,



తెల్లవారుజాము సమయంలో హరిబాబు పథకం ప్రకారం వైష్ణవిపై కత్తితో దాడి చేశాడు. ఆమె కేకలు వేయకుండా గొంతు నులిమి ఊపిరి ఆడనివ్వకుండా చేసి హత్య చేశాడు. అనంతరం నిందితుడు ఇంటి నుండి పరారయ్యాడు. ఉదయం గది తలుపులు తీసి చూడగా వైష్ణవి రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో పడి ఉండటంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన మెట్‌పల్లి పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి, మంగళవారం సాయంత్రం హరిబాబును అదుపులోకి తీసుకున్నారు.

# అప్పుల బాధతో కొడుకు ఆత్మహత్య

## - కొడుకు మరణాన్ని తట్టుకోలేక గుండెపోటుతో తల్లి మృతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల అర్బన్ మండలం మోతెలో విషాదం నెలకొంది. తల్లి, కొడుకు ఒకే రోజు మృతి చెందారు. గ్రామానికి చెందిన దొడ్ల సంపత్ అనే యువకుడు అప్పుల బాధతో మంగళవారం సాయంత్రం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటంబ సభ్యులు గమనించి కరీంనగర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృత దేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కొడుకు మృతితో ఏడుస్తూ అతని తల్లి మల్లవ్వ గుండెపోటు వచ్చి కుప్పకూలింది. అదే అస్పత్రిలో చికిత్స అందించినప్పటికీ ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. తల్లి, కొడుకు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు దర్యాప్తు





చేస్తున్నారు.ఇద్దరి మృత దేహాలను మోతెకు తరలించారు.

# అగ్రస్థానంలో హుజురాబాద్ మున్సిపాలిటీ

## - ఆస్తి పన్ను వసూలులో రాష్ట్రంలో 2వ స్థానం

**సూర్య, హుజురాబాద్**

నిర్దిష్ట తేది కన్నా ముందు 2.81 కోట్ల రూపాయల ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేసి రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో హుజురాబాద్ మున్సిపాలిటీ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలో ఆస్తిపన్ను వసూలు 100 శాతం వసూలు చేయడానికి ప్రభుత్వం ఈనెల 31 గా నిర్ణయించింది. 13 రోజుల ముందుగానే తనకు నిర్దేశించిన రెండు కోట్ల 81 లక్షల ఆస్తి పన్నును బుధవారం వరకు వసూలు చేసి రాష్ట్రంలో హుజురాబాద్ మున్సిపాలిటీ రెండో స్థానం దక్కించుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో సైతం



ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేసింది. ప్రభుత్వం నిర్దేశించిన సమయం కన్నా ముందు పూర్తి చేయడం వరుసగా ఇది రెండవసారి.

**- కమిషనర్ కు, అధికారులకు, సిబ్బందికి సన్మానం...**

హుజురాబాద్ మున్సిపాలిటీని ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయడంలో, రాష్ట్రంలో మున్సిపాలిటీకి రెండో స్థానం రావడంలో కృషి చేసిన హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ ముసబ్ అహ్మద్, మేనేజర్ భూపాల్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్లను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సువాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరు అంజలి, కౌన్సిలర్లు అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, మున్సిపల్ ఇంజినీర్లు ఎన్. సుధాకర్ రెడ్డి, డి. నరేష్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్  అశ్వని గాంధీ, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షరాలతో పాటు ఆచారాలను కూడా నేర్పిస్తూ..

## - మహాత్మ జ్యోతిబాపూలే విద్యాసంస్థలో ఘనంగా ఉగాది సంబరాలు

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో బుధవారం 'ప్రీ-ఉగాది' వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో హాజరైన విద్యార్థులతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. పి.సరిత మాట్లాడుతూ..విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జీవితంలోని కష్టసుఖాలకు ప్రతీకలైన ఉగాది షడ్రుచుల విశిష్టతను, వేపపూవు, మామిడి వంటి పదార్థాలలోని ఆరోగ్య రహస్యాలను విద్యార్థులకు వివరించారు. చదువుతో పాటు నైతిక విలువలను గౌరవించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ వేడుకలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు ఎం.శాలిని,




ప్రమీల, స్రవంతి మరియు విద్యార్థుల కృషిని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

# కరీంనగర్ టూ టౌన్ ఎస్సై భార్య ఆత్మహత్య

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ టూ టౌన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న చంద్రశేఖర్ ఇంట్లో విషాద ఘటన జరిగింది. చంద్రశేఖర్ భార్య కరీంనగర్ లోని ఇంటిలో ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. కరీంనగర్ టూ టౌన్‌లో ఎస్సైగా పని చేస్తున్న చంద్ర శేఖర్ భార్య ఆత్మహత్యకు పాల్పడ్డారు. గన్నేరుపప్పు దంచుకుని తిన్న ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మరణించారు. వివరాల్లోకి వెళ్తే... కరీంనగర్ వన్ టౌన్ పరిధిలోని హను మాన్ నగర్‌లో నివాసం ఉంటున్న చంద్ర శేఖర్ భార్య దివ్య మంగళవారం ఇంట్లో గన్నేరు పప్పు దంచి తిన్నడంతో ఆరోగ్యం విషమించింది. విషపూరితమైన గన్నేరు పప్పు తినడంతో తీవ్ర అస్వస్థకు గురైన దివ్యను కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స అందించి హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లో అక్కడ చికిత్స జరుగుతున్న సమయంలో మరణించారు. దివ్య ఆత్మహత్యకు గల కారణాలు తెలియరావల్సి ఉంది. చంద్రశేఖర్, దివ్య దంపతులకు ఇద్దరు అబ్బాయిలు సంతానం కాగా వీరు ఏడేళ్ల వయసు వరకు ఉంటుంది. చిరు ప్రాయంలోనే తల్లిని కోల్పోయిన ఆ బిడ్డలను చూసి స్థానికులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. కాగా తోటి సిబ్బంది చంద్రశేఖర్ వద్దకు చేరుకొని ఆయనను పరామర్శిస్తున్నారు.

# పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు

## - పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐ.పి.ఎస్

## - పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిపి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించబడుతున్న నేపథ్యంలో, కరీంనగర్ నగరంలోని పలు పరీక్షా కేంద్రాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐ.పి.ఎస్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద ఒక నిరంతర నిఘా ఉంచేందుకు 'స్టాటిక్ ఫోర్స్'ను (ఞఇఅష ఖీశీతీఛవ) కేటాయించామని, పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.?పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇతర పోలీసు అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్.బి.ఐ లైఫ్ లో ముందస్తు ఉగాది వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఎస్.బి.ఐ లైఫ్ కార్యాలయంలో బుధవారం ముందస్తు ఉగాది పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్.బి.ఐ లైఫ్ హుజురాబాద్ డిఎస్ఎమ్ కొత్తపల్లి సతీష్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడిని, భక్షాలను యూనిట్ మేనేజర్లకు, లైఫ్ మిత్రలకు, సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమంగా విధులు నిర్వహించిన వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం డిఎస్ఎం సతీష్ మాట్లాడుతూ... ఎస్.బి.ఐ లైఫ్ సంస్థ ప్రారంభమై ఈ ఏడాదికి 25 సంవత్సరాలు నిండుతుందని, దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు మెరుగైన సౌకర్యాలను అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులకు పాలసీ ఫలితాలు అందించడంలో ఇతర సంస్థల కన్నా ముందుందని అన్నారు. ప్రజల మద్దతుతో ఎస్.బి.ఐ లైఫ్ మరింత ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ లైఫ్ ట్రైనర్ కృష్ణవేణి, ఉద్యోగులు నాగరాజు, మహేందర్, పరుశురాం, దుర్గా శ్రీ, మహాలక్ష్మి, రాజేష్, యూనిట్ మేనేజర్లు రమణాచారి, విష్ణు, సాయికిరణ్, నాగేశ్వర్, రమేష్, బాబు, రాజేష్, సురేష్, మల్లయ్య, సంపత్ కుమార్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

### - మహిళా సాధికారతే లక్ష్యంగా పని చేయాలి - ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆర్జీ-2 ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య అన్నారు. సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో రామగుండం-2 ఏరియాలోని 8వ కాలనీలో ఉన్న ఎన్‌సిఓఏ క్లబ్‌లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరుకాగా, అఫీషియేటింగ్ జీఎం మాలోతు రాముడు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా సేఫ్టీ ఆఫీ సర్ సంతోష్ కుమార్, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, డివై పీఎం పర్సనల్ వేణుగోపా ల్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ మ్మద్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనజా వెంకటయ్య మాట్లాడుతూ మహిళలు అబలలు కాదని, సబలులని పేర్కొ న్నారు. నేటి మహిళలు వంటింటికే పరిమితం




కాకుండా అంతరిక్షం నుంచి భూగర్భ గనుల వరకు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఉద్యోగాలు చేసే వారైనా, గృహిణులైనా ప్రతి మహిళ మహా రాణేనని ఆమె స్పష్టం చేశారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్, సావిత్రిబాయి పూలే, ఇందిరా గాంధీ, సుధా మూర్తి వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సింగరేణి సంస్థ మహిళల ఆర్థిక సాధికారత కోసం వివిధ వృత్తి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. భూగర్భంలో విధులు నిర్వర్తిస్తూ 'నారి శ్రమశక్తి అవార్డు'కు ఎంపికైన అల్లం నవ్వే శ్రీని అభి నందించారు. ఇతర వక్తలు మాట్లాడుతూ "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" అనే మనుస్మృతి వాక్యాన్ని ఉటంకిస్తూ మహిళలకు గౌరవం, ఆదరణ కల్పించడం సమాజ అభివృ ద్ధికి కీలకమని పేర్కొన్నారు. స్త్రీ ఉన్న ఇల్లు, లేని ఇల్లు మధ్య వ్యత్యాసమే ఆమె గొప్పతనాన్ని చాటుతుందని అన్నారు. "ఏ ఉమెన్ కానాట్ బి కామన్... ఉమెన్ ఈజ్ ఎక్స్ట్రాడినరీ" అంటూ మహిళల ప్రాముఖ్యతను వివరించారు. అనం తరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. దీప్తి వాఖ్యానం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కో-ఆర్డినేటర్ అనూష, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ సునీత, అకౌంట్ ఆఫీసర్ హిమవర్ష, శిరీష, ఐటీ మేనేజర్ అశ్విని, లేడీస్ క్లబ్ సభ్యులు లీలావతి రాముడు, క్లబ్ సెక్రటరీ ప్రసాదిని, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు తోపాల పంపిణీ

**సూర్య కోనరావుపేట**



రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం తర పున మండలంలో ముస్లిం సోదరుల కు తోపాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్య క్షుడు షేక్ ఫిరోజ్ పాషా, పాల్గొని పేద, నిరుపేద ముస్లిం కుటుంబాలకు తోపాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రంజాన్ పండుగ పరస్పర ప్రేమ, సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్ర మాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొని తోపాలను స్వీకరించారు. పంపిణీని క్రమబద్ధంగా నిర్వ హిస్తూ లబ్ధిదారులకు సమయానుకూలంగా అందజేశారు. మహిళలు, వృద్ధు లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, సర్పంచులు కాశీరాం, నాగభూషణం, మార్కెట్ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, అజీమ్ పాషా, లింబయ్య, నాయకులు గొట్టే రుక్మిణి, గోపాల్, అంబటి శేఖర్, రమేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికాసం వర్సెస్ ప్రతాపం

### - కమలదళంలో 'ఆధిపత్య సెగ' - ఒకే గూడు.. రెండు వర్గాలుగా చీలిక
### - వేములవాడ బీజేపీలో 'అగ్గిరాజేసిన' పదవి - అధికార ప్రతినిధి సన్మానసభకు కౌన్సిలర్ల గైర్హాజరు
### - సన్మాన సభ సాక్షిగా ముదిరిన 'కోల్డ్ వార్'

**సూర్య, వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బీజేపీలో గత కొంతకాలంగా నివురుగప్పిన నిప్పులా ఉన్న అంత ర్గత విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ చెన్నమనేని వికాస్ నియామకం, పార్టీలో సరికొత్త చిచ్చుకు కారణ మైంది. నిన్న మొన్నటి వరకు ఒకే తాటిపై ఉన్నట్లు కనిపించిన నేతలు, ఇప్పుడు బాహాటం గానే గ్రూపు రాజకీయాలకు తెరలేపారు. వికాస్ నియామకాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సన్మాన సభకు ఎనిమిది మంది బీజేపీ కౌన్సిలర్లు మూకుమ్మడిగా గైర్హాజరు కావడం పార్టీ శ్రేణు లను విస్మయానికి గురిచేసింది. మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ నేతృత్వంలోని ఈ వర్గం, తమ నిరసనను బహిరంగంగానే వ్యక్తం చేసింది. ఇది కేవలం గైర్హాజరు మాత్రమే కాదు, జిల్లా నాయకత్వానికి, కొత్తగా నియామకమైన వికాస్‌కు పంపిన 'స్ట్రాంగ్ వార్నింగ్' అని విశ్లేషకులు భావిస్తున్నారు. చెన్నమనేని విద్యాసాగర్ రావు వారసుడిగా వికాస్ తన ఉనికిని చాటుకో వాలని ప్రయత్నిస్తుండగా, క్షేత్రస్థాయిలో పట్టున్న పాత నేతలు ఆయన ఆధిపత్యాన్ని సవాల్ చేస్తున్నారు. ప్రతాప రామకృష్ణ వర్గం పార్టీలోని కీలక నేతలను తమ వైపు తిప్పుకోవడంతో, వేములవాడలో బీజేపీ రెండు గ్రూపులుగా విడి పోయింది. జిల్లా అధ్యక్షుడు గోపి సమక్షంలోనే ఈ అసమ్మతి సెగలు బయటపడటం పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తోంది. ఈ విభేదాలు పార్టీకి తీరని నష్టం చేకూర్చేలా ఉన్నాయి. క్యాడర్ ఏ వర్గం వైపు ఉండాలో తెలియక అయోమయంలో పడిపోయింది. ఈ అంతర్గత 'కోల్డ్ వార్'ను రాష్ట్ర నాయకత్వం ఇప్పుడే అదుపు చేయకపోతే, వేములవాడలో కమలం వాడిపోయే ప్రమాదం ఉందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

# విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు ఉగాది వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీవిద్యార్థులు ఉగాది పచ్చడిని తయారు చేసి పాఠశాలలోని తమ మిత్రులందరికీ పం చడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఉగాది తెలుగువారి తొలి పండుగ. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు సృష్టి ఆరంభమైందని, ఇది కొత్త సంవత్సరానికి, ఆశకు, నూతనోత్తేజానికి చిహ్నం అన్నారు. షడ్రుచుల సమ్మేళనం, కొత్త పనులు ఆరంభించడం, పం చాంగ శ్రవణం ఈ పండుగ విశేషాలు అన్నారు. జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఇస్తుందని, ఈ పండుగలో అత్యంత ముఖ్యమైనది "ఉగాది పచ్చడి అని, ఈ ఆరు రుచులు జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలు, ఆరోపణలు, సంతోషాల సమ్మేళనానికి సంకేతం. జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలో ఈ పచ్చడి మనకు నేర్పుతుందన్నారు. ఈ పండుగ రోజున పంచాంగ శ్రవణం వినడం వల్ల, వచ్చే ఏడాది కాలం ఎలా ఉండబోతుందో తెలుసుకుని, తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజి త్, వెంకటేష్, అప్సర్, షారు, రజిత, సంజన, మంజుల, శ్రీజ, స్రవంతి, సౌజన్య, నిహారిక, అనూష, మమత, సాయి హర్ష తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్‌ల ఆకస్మిక తనిఖీ

### - జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల లోని పలు స్కానింగ్ సెంటర్లను మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని, స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నా యా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేట ప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు - లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డు లు, ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబ డడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరుచబడతాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారికి నోటీసులు జారీ చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల సభ్యుల జీవనోపాధులకు కృషి చేయాలి

### - జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారి యం.రఘువరణ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళ సంఘాల జీవనోపాధులు కల్పించడం కోసం నిర్దేశించిన బ్యాంక్ లింకేజి రుణాలను అందివ్వాలని, తద్వారా వారికీ ఆదాయభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఎదిగేలా జిల్లా, మండల సమాఖ్య లు కృషి చేయాలనీ జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారి యం.రఘువరణ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లో జిల్లా సమాఖ్య సమావేశం, సమా ఖ్య సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అయన పాల్గొని మాట్లాడుతు సెర్ప్ ద్వారా మహిళా సంఘాలకు వివిధ రకాల పథకాలు అందజేసి వారి జీవనోపాదులు అందజేసి వారి కుటుం బాలు ఆర్థికంగా ఎదిగేలా చేయడం జరుగుతుందని ఆరోగ్య మహిళా, బ్యాంక్ లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలు, గొర్రెలు, పశువుల యూనిట్లు, షోలర్ ప్లాంట్స్ ఏర్పాటు, ఆర్. టీ. సి. బస్సులు, గ్రామ సంఘాల కు ఉపాధి హామీ ద్వారా భవనాల మంజూరి, స్కూల్ డ్రెస్ ల తయారీ, ఆర్. సెటి ద్వారా ఉచిత శిక్షణలు తదితర అంశాలను మహిళలు వినియోగించు కోవాలని అన్నారు. జిల్లా అదనపు ప్రాజెక్టు డైరక్టర్ పి. సునీత మాట్లాడుతు జిల్లా లో సెర్ప్ కార్యక్రమాలు సెర్ప్ సిబ్బంది, మండల, గ్రామ సమాఖ్యలు కలిసి ప్రతి పనిని విజయవంతం చేసి జిల్లాను ముందజలో ఉంచాలని, మండల స్థాయిలో చేసే ప్రత్యేక కార్యక్రమాలు ఉంటే జిల్లాకి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ సందర్బంగా ముందస్తు ఉగాది వేడుకలను నిర్వ హించి పచ్చడి, బూరెల పంపిణి సభ్యులకు చేయడం జరిగింది. జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు రమేష్, నారాయణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి. సరోజన, కార్యదర్శి ఎన్. ఆమనీ, జిల్లా ఏపియం వి. గంగాధర్, డి. యం. జీ. యం. దాస్, సిబ్బంది భాగ్య, కిరణ్ తదితరులు హాజరయ్యారు.

# బీజేపీలోకి మాజీ మంత్రి జీవన్ రెడ్డి.....?

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



త్వరలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన జీవన్ రెడ్డి , తదుపరి ఏ పార్టీలో చేరుతారనే అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి జీవన్ రెడ్డిని భార తీయ జనతా పార్టీలో తీసుకునేలా చురుకుగా వ్యవహరిస్తున్నట్లు సమా చారం. ఇటీవల జగిత్యాలలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ అరవింద్ జీవన్ రెడ్డి తనకు పితృ సమానులని, అంకుల్ పరిస్థితి కాంగ్రెస్ లో దయానీయంగా మారిందని ప్రస్తావించారు. ఈ క్రమంలో పార్టీ బలోపేతం దృష్ట్యా జీవన్ రెడ్డి చేరికపై ముందడుగు వేయాలని ఆయన భావిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు లతో ఎంపీ అర్వింద్ సంప్రదింపులు జరిపి నట్టు తెలుస్తోంది. జీవన్ రెడ్డితో చర్చలు జరిపి పార్టీలోకి ఆహ్వానించాలనే విషయాన్ని వారితో పంచుకున్నట్టు సమాచారం. రాష్ట్రంలో పార్టీ విస్తరణకు కీలక నాయకులను ఆకర్షించే దిశగా బీజేపీ ప్రయత్నాలు కొనసాగుతు న్నాయని, జీవన్ రెడ్డి చేరిక అంశంపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశముం దని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# జిల్లా ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, ప్రజలు వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. బుధవారం ఆయన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి మాతా-శిశు సేవలు, రేడియాలజీ, గైనకాలజీ, లేబర్ రూమ్, ఆర్థోపెడిక్స్, ఆప్తామాలజీ, ఫార్మసీ విభాగాలను పరిశీలించారు. గర్భిణీలను ఈడీడీ క్యాలెండర్ ద్వారా గుర్తించి ముందస్తు సమాచారంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేబర్ రూమ్‌లో శుభ్రత పాటించడంతో పాటు, సిబ్బంది విధులు కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. రోగులతో మాట్లాడిన కలెక్టర్, అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఫాకో పరికరం అందుబాటులో ఉందని, ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే నెలకు 60-70 ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. రోగుల కోసం వెయిటింగ్ ఏరియాలో సీటింగ్ సౌకర్యాలు పెంచాలని ఆర్ఎంఓకు సూచించారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ డా.సాయి ప్రసాద్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన గ్రామీణ క్రీడా పోటీలు

**సూర్య-గోదావరిఖని**




ఎన్టీపీసీ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో ఇక్కడి జ్యోతినగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన "రూరల్ స్పోర్ట్స్ ప్రోగ్రామ్ 2025-26" బుధవారం ఘనంగా ముగిసింది. ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాలైన రామగుండం, అంతర్గాం, పాలకుర్తి, కమాన్‌పూర్ మండలాల పరిధిలోని 21 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల బాలురు, బాలికలు ఈ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో భాగంగా ఖో-ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించగా, మొత్తం 1000 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో విద్యార్థులు జట్టు భావన, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణను ప్రదర్శించారు. కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించబడగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ల నుండి మంచి స్పందన లభించింది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను క్రీడల వైపు ఆకర్షించడం, ఆరోగ్యకర జీవనశైలిని అలవాటు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా పోటీలు నిర్వహించడం జరిగిందని ఇక్కడి ఎన్టీపీసీ రామగుండం-తెలంగాణ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ క్రీడా కార్యక్రమాలు విద్యార్థుల్లో పోటీ తత్వం, శారీరక దృఢత్వం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన అన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడా జట్లకు ముఖ్యఅతిథి చందన్ కుమార్ సమంత ట్రోఫీ అందజేశారు.

## ఎస్సీ నిరుద్యోగులకు దుకాణాల అద్దెకు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రామగుండం నియోజకవర్గానికి చెందిన షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతీ-యువకులకు దుకాణాల అద్దెకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో రామగుండం సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో నిర్మించిన దుకాణాల సముదాయంలో వ్యాపారం ప్రారంభించేందుకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన అభ్యర్థులు మార్చి 31లోపు పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం (రూమ్ నం.225)లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఎంపికైన లబ్ధిదారులకు మొబైల్ సందేశం లేదా ఫోన్ ద్వారా సమాచారం అందజేస్తామని పేర్కొన్నారు.

## తోటి మిత్రుని పరామర్శ...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన ఒడ్నాల శంకర్ తల్లి ఇటీవల మరణించగా సీనియర్ రిపోర్టర్ శిలారపు కిషన్‌తో కలిసి టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ చిన్ననాటి మిత్రుడైన ఒడ్నాల శంకర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మిత్రులు అంతగిరి కొమురయ్య, ఒడ్నాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో మెరిసిన చైతన్య విశ్వభారతి స్కూల్ విద్యార్థి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నవోదయ విద్యాలయ సమితి 2026 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో జిల్లా స్థాయిలో హనుమంతునిపేటకు చెందిన విద్యార్థి గన్నబోయిన శ్రీ వాత్సవ 10వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. అత్యుత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని చైతన్య విద్యా భారతి హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ తిరునహరి లక్ష్మణ స్వామి, ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.




## గాయత్రి విద్యానికేతన్‌లో వైభవంగా ముందస్తు ఉగాది సంబరాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు ఉగాది సంబరాలు మిన్నంటాయి. బుధవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులు, అధ్యాపకుల ఉత్సాహం మధ్య వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రజిని మాట్లాడుతూ ఉగాది అంటే నూతన సంవత్సరానికి ఆరంభమని, ప్రకృతిలో వచ్చే మార్పులకు అనుగుణంగా జరుపుకునే ఈ పండుగ తెలుగువారికి ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను వివరిస్తూ అందులోని ఆరు రుచులు జీవితంలోని సుఖదుఃఖాలు, కష్టనష్టాలు, కోపతాపాలకు ప్రతీకలని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు స్వయంగా ఉగాది పచ్చడిని తయారు చేసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులు ఉగాది పాటలు, భక్తి గీతాలకు చేసిన



నృత్య ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో పదో తరగతి రెండో రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద తెలిపారు. బుధవారం నిర్వహించిన సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు 7,489 మంది హాజరు కావాల్సి ఉండగా 7,480 మంది విద్యార్థులు హాజరై, 9 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మొత్తం 99.9 శాతం హాజరు నమోదైందని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖ అధికారి వెల్లడించారు.

## ధాన్యం కొనుగోలుకు పక్క ప్రణాళిక సిద్ధం చేయాలి

**- కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



యాసంగి 2025-26 సీజన్‌కు నాణ్యమైన ధాన్యం కొనుగోలుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పౌర సరఫరాల శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 334 కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని, ఇందుకు అవసరమైన గన్నీ సంచులు, మౌలిక వసతులు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. సీఎంఆర్ అమలులో పురోగతిని సమీక్షిస్తూ, పెండింగ్ బకాయిలను డిఫాల్ట్ రైస్ మిల్లర్లు తక్షణమే చెల్లించాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని రైస్ మిల్లులపై కేసులు నమోదు చేసి రెవెన్యూ రికవరీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లపై ఆందోళన అవసరం లేదు

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అనవసర భయాందోళనలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గత రెండు రోజుల్లో సాధారణం కంటే 40% ఎక్కువ బుకింగ్స్ నమోదయ్యాయని, అవసరం లేకుండా సిలిండర్లు బుక్ చేయవద్దని సూచించారు. 3-4 రోజుల్లో డెలివరీ జరుగుతోందని తెలిపారు. బ్లాక్ మార్కెట్‌కు సిలిండర్లు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు 12 కేసులు నమోదు చేసి 29 సిలిండర్లు సీజ్ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో 15 డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా సరఫరా కొనసాగుతోందని, సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ 08728-224045ను సంప్రదించాలని సూచించారు.

## బీదలకు రంజాన్ వంట సామాగ్రి అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో బీద ముస్లింలకు రంజాన్ వంట సామాగ్రిని బుధవారం మెహరాజ్ ఖాన్ అందజేశారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన దివంగత మహమ్మద్ ఖాన్ తనయుడు మెహరాజ్ ఖాన్ తన తండ్రి జ్ఞాపకార్థం బీదలకు రంజాన్ వంటకాలు చేసేందుకు ఈ సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్, జాఫర్, అబ్రోజ్, షోయబ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం

**- 207 మందికి సేవలు**

**సూర్య - ఎలిగేడు**



99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 207 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. విభాగాల వారీగా గర్భిణీలు 35 మంది, జనరల్ మెడిసిన్‌లో 54 మంది, చిన్నపిల్లలు 9 మంది, కంటి పరీక్షలు 40 మంది, డెంటల్ విభాగంలో 21 మంది, ఆర్థోపెడిక్ విభాగంలో 48 మందికి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారిణి నిస్సి క్రిస్టినా తెలిపారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ప్రమోద్ కుమార్, డిప్యూటీ హెచ్ & హెచ్ డా. శ్రీరాములు, హెచ్ఈవో రాజేష్, ఎలిగేడు సర్పంచ్ ప్రవీణ్, ధూలికట్ట సర్పంచ్ కొమురయ్య సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 6 మంది స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించారు.

## నవ వసంతానికి నాంది..

# కొత్త సంవత్సరానికి పునాది

**సూర్య,రాయికల్**

భారతీయ కాలమానం ప్రకారం చైత్ర శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటాం.ఈ సంవత్సరంలో ఈ పవిత్రమైన పండుగ మార్చి 19వ తేదీ గురువారం నాడు రాబోతోంది. ఆ రోజు నుంచే తెలుగు వారి నూతన సంవత్సరం అధికారికంగా ప్రారంభమవుతుంది. వసంత రుతువు ఆగమనానికి స్వాగతం పలికే ఈ రోజును మహారాష్ట్రలో గుడి పడ్వా అని, కర్ణాటకలో యుగాది అని వివిధ పేర్లతో సంబురంగా జరుపుకుంటారు

ఉగాది పండుగ విశిష్టత, ఉగాది పచ్చడి ప్రాముఖ్యత ఉగాది పండుగ మార్చి 19, అనగా రేపు వచ్చింది. ఉగాది అంటే అందరికీ గుర్తుకు వచ్చేది ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం. చైత్ర మాస శుక్లపక్ష పాడ్యమి రోజు బ్రహ్మ ఈ జగత్తును సృష్టించాడని అంటారు. ఉగాది తొలి పండుగ. ఉగాది నుంచి కూడా కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది.ఈ ఏడాది వచ్చే కొత్త తెలుగు సంవత్సరం పేరు పరాభవ నామ సంవత్సరం. ఈ సంవత్సరం ఉగాది పండుగ మార్చి19 న చైత్ర మాస శుక్లపక్ష పాడ్యమి రోజు బ్రహ్మ ఈ జగత్తును సృష్టించాడని అంటారు. సోమకుడు అనే రాక్షసుడు బ్రహ్మ నిద్రిస్తున్నప్పుడు వేదాలను దొంగిలించాడు. తిరిగి వాటిని తీసుకు రావడానికి శ్రీహరి మత్స్యావతారం ఎత్తాడు. సోమకుడిని సంహరించి వేదాలను తిరిగి బ్రహ్మకు ఇస్తాడు. అలా ఉగాది ఆచరణలోకి వచ్చిందని పురాణాల ద్వారా తెలుస్తోంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు సూర్యోదయం సమయంలో బ్రహ్మదేవుడు సృష్టిని సృష్టించాడు అని చెబుతారు. అంటే కాలగణనను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింప చేశాడని చెబుతారు.వసంత ఋతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది.అందుకని కొత్త సంవత్సరానికి నాందిగా ఉగాది పండుగను మనం జరుపుకుంటాము.చైత్ర మాసం తొలిరోజు శుద్ధ పాడ్యమి నాడు సకల జగత్తును కూడా సృష్టించారట. అదే యుగానికి ఆది. యుగాది. ఉగాదిగా వచ్చింది.





### - పక్షుల కిలకిలలు, లేత చిగుళ్లు

మనం పండుగలను ఋతువుల ఆధారంగా జరుపుకుంటాము.ఉగాది కూడా అలాంటిదే అని చెప్పొచ్చు. ఆకు రాలే కాలం శిశిర ఋతువు నుంచి వసంతంలోకి అడుగుపెట్టే రోజున ఉగాది పండుగను జరుపుకుంటాము. ఉగాది నుంచి మొక్కలు చిగురు తొడుగుతాయి. ప్రకృతి పచ్చగా మారుతుంది. పక్షులు, పూలు, లేత చిగుళ్ల మధ్య ప్రకృతి మరింత అందంగా మారుతుంది. ఋతువులు మారితే వ్యాధులు వస్తాయి. కాబట్టి శక్తిని పొందడానికి షడ్రుచులతో ఉండే ఉగాది పచ్చడిని స్వీకరిస్తాము.

### - ఉగాది పండుగ రోజు ముస్తాబయ్యే ఇళ్ళు, వాకిళ్లు

ఉగాది రోజు వేకువజామునే తలస్నానం చేసి కొత్త వస్త్రాలు ధరిస్తాము. అలాగే గుమ్మానికి మామిడి ఆకు తోరణాలు, వాకిళ్లో అందమైన ముగ్గులు వేసి అలంకరిస్తాము. ఉగాది నాడు ఇష్ట దైవాన్ని ప్రార్థిస్తాము. పూజ చేసుకున్నాక ఉగాది పచ్చడిని స్వీకరిస్తాము. జీవితంలో ఎదురయ్యే అన్నిటినీ కూడా సమానంగా చూడాలని ఉద్దేశంతో ఉగాది పచ్చడిని తింటాము.

### - ఉగాది పచ్చడి ప్రాముఖ్యత:

బెల్లం ఆనందానికి సంకేతం,ఉప్పు ఉత్సాహానికి సంకేతం,వేప పువ్వు చేదు, బాధకు సంకేతం. చింతపండు పులుపు, నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులను సూచిస్తుంది.మామిడి వగరు, కొత్త సవాళ్లను సూచిస్తుంది.కారం సహనం కోల్పోయేటట్టు చేసే పరిస్థితులను సూచిస్తుంది.ఇలా ఆరు రుచులతో ఉన్న పచ్చడిని తింటే జీవితంలో కష్ట సుఖాలను సమానంగా చూడాలని మనకు నేర్పుతుంది. జీవితంలోని అన్నీ భావాలను తెలిపే భావం ఉగాది పచ్చడిలో ఉంది. కనుక ఎంతో ముఖ్యమైన ఈ షడ్రుచుల పచ్చడిని ఉగాది నాడు కచ్చితంగా తినాలని అంటారు.ఈ ఉగాది సంరంభం ప్రజల్లో ఆనందాలను నింపేది గా నేడు ఆరంభం కానుంది.

## వేములవాడ మాజీ SHOపై

# ఏసీబీ దాడులు

**- రూ.20 లక్షల నగదు స్వాధీనం, ఇద్దరు అరెస్టు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆంటీ కరప్షన్ బ్యూరో (ACB) అధికారులు కరీంనగర్ అర్బన్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గుండేటి రాము (AO-1), జగిత్యాల జిల్లా మల్యాల మండలం ఒబులాపూర్‌కు చెందిన సెకండరీ గ్రేడ్ టీచర్ జక్కని వేణు (AO-2) లను అవినీతి కేసులో అరెస్టు చేశారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మార్చి 17న రాత్రి సుమారు 8:25 గంటలకు ఈ ఇద్దరిని RCO కేసులో అదుపులోకి తీసుకున్నారు. గుండేటి రాము వేములవాడ SHOగా పనిచేసిన సమయంలో ఒక బెల్లం వ్యాపారి నుండి అక్రమంగా లంచాలు తీసుకున్నట్లు ఏసీబీ విచారణలో తేలింది.ఈ లంచాల వ్యవహారంలో జక్కని వేణు మధ్యవర్తిగా వ్యవహరించి, 2022 నుండి 2024 వరకు UPI ద్వారా నిరంతరంగా నగదు లావా దేవీలు జరిపినట్లు అధికారులు గుర్తిం చారు. అనంతరం ఆ డబ్బును తన SBI, UBI ఖాతాల నుంచి గుండేటి రాము మరియు అతని తండ్రి ఖాతాలకు బదిలీ చేసినట్లు వెల్లడైంది.ఏసీబీ అధికారులు గుండేటి రాము నివాసంలో సోదాలు నిర్వహించగా, లెక్కలు లేని రూ.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో బినామీ వ్యవస్థ ద్వారా అక్రమ డబ్బును దాచిపెట్టినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.ఇద్దరు నింది తులను అరెస్టు చేసి కరీంనగర్‌లోని SPE & ACB ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉంది. ఫిర్యాదుదారుని వివరాలను భద్రతా కారణాల వల్ల గోప్యంగా ఉంచారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం కోరితే, ప్రజలు వెంటనే ACB టోల్ ఫ్రీ నెంబర్ 1064కు కాల్ చేయాలని అధికారులు సూచించారు. అలాగే వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), X (@TelanganaACB) ద్వారా కూడా ఫిర్యాదులు ఇవ్వవచ్చు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.


































# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**- రంజాన్ పండుగను ముస్లిములు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి**

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, రంజాన్ పండుగను ముస్లింలు ప్రశాంత వాతావరణం లో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా బుధవారం గంగాధర మండలం మధురానగర్‌లో చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు ముస్లింలకు కరీంనగర్ సిపి గౌస్ ఆలంతో కలిసి రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ముస్లింలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పండుగలకు ప్రత్యేక గుర్తింపు నిస్తుందన్నారు. రాష్ట్రంలోని ముస్లింలంతా సంతోషంగా పండుగను జరుపుకోవాలని సదుద్దేశంతో ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫాను ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన తాసిల్దార్లు, ఎంపీడీవోలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**- పవిత్ర రంజాన్ ప్రశాంతంగా జరుపుకోవాలి**

**- కరీంనగర్ సీపీ గౌస్ ఆలం**

ముస్లింలకు అత్యంత పవిత్ర మైన పండగ రంజాన్ అని ప్రశాంతంగా జరుపుకోవాలని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం అన్నారు. సోదరాభావంతో ఉండాలన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన చేశారు. విందులో పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

**సూర్య, వీణవంక**



నీటి సంరక్షణ విషయం లో బాల వికాస స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి చాలా గొప్పదని వీణవంక మండలం బేతిగల్ గ్రామ జడ్పీహెచ్ఎస్ ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు కిషన్ రెడ్డి కొనియాడారు. మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో బాలవికాస ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌లు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు.మిషన్ కాకతీయ కంటే దశాబ్దాల ముందు నుండే చెరువులు,కుంటలలో సంస్థ పూటిక తీత పనులను చేపట్టి వేలాది చెరువులను సంరక్షించిందని గ్రామ సర్పంచ్ చొప్పరి స్వరూప - సారయ్య అన్నారు. మహిళలు చైతన్యవంతంగా ప్రతి విషయాన్ని కూలంకుషంగా తెలుసుకోవాలని, నీటి విషయంలో మహిళల పాత్ర కీలకంగా ఉంటుందని ఆయన అన్నారు. మానవ మనుగడకు నీరు ప్రాణాధారం లాంటిదని, నీరు లేకపోతే భూమి మీద జీవం లేదని, ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలని, ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని, వర్షపు నీటిని భూగర్భంలోకి పంపాలని బాలవికాస కో ఆర్డినేటర్ సుమలత అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు వి. రమేష్, కే. గంగరాజు, పి. వీరస్వామి, ఏ. అంజయ్య, బి. వెంకట మాధవ రావు, గ్రామ మహిళా నాయకురాలు పి. వనిత, వార్డు మెంబర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డిటి స్వరూపరాణికి తహసిల్దార్‌గా పదోన్నతి

**- భూపాలపల్లి జిల్లాలో తాహ సిల్దార్‌గా పదోన్నతి**

**- ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ ఉద్యోగులు**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి డిప్యూటీ తహశీల్దార్ తాడ స్వరూప రాణికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తహసిల్దార్‌గా పదోన్నతి లభించింది. తహసిల్దార్‌గా పదో న్నతి లభించిన స్వరూప రాణిని చిగురుమామిడి తాహసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపా రు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డిప్యూటీ తహసీల్దార్ సేవలను,ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను కొనియాడారు.చిగురుమామిడి మండలంలో 15నెలల పాటు విధులు నిర్వర్తించి ప్రజలకు తనదైన శైలిలో సేవలు అందించారు.పుష్పగుచ్చాలు, శాలువాలతో సత్కరించి,నూతన బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధిం చాలని శుభాకాంక్షలు తెలుపుతూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు తారాదేవి,నాగరాజు,జిపిఓలు రమేష్ రెడ్డి,మహమ్మద్ రఫీ, రాములు, కొమురయ్య,శ్రీనివాస్, బాలయ్య,బాలరాజు,శ్రీనివాస్, ఆంజనేయులు, రాజబాబు, అనిత,భగవాన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, అనిత,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన నాగారం విద్యార్థిని దివ్యశ్రీ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని నాగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని మెండె దివ్యశ్రీ చొప్పదండి నవోదయ విద్యాలయంలో సీటు సాధించి ప్రతిభ చాటింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖా ధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి మాలోత్ మురళి నాయక్ ఆమెను అభినందించారు.దివ్యశ్రీ సాధించిన ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థిని కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితమేనని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.సర్పంచ్ అప్పాల నాగభూషణం, ఉపాధ్యాయులు దివ్యశ్రీని అభినందిస్తూ, ఆమె విజయంతో పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిందని కొనియాడారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని కోరిన రైతులు**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం వంజరుపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామ రైతులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలి పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగమల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో సూర్య పబ్లిక్ స్కూల్ సంచలనం

**సూర్య బీర్పూర్**



నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో బీర్పూర్ మండల కేంద్రంలోని సూర్య పబ్లిక్ స్కూల్ నుండి మార్చ్ 2026లో ప్రకటించిన ఫలితాలలో విద్యార్థి హెచ్.సభస్యవ నవోదయలో సీటు సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ కట్ల కిరణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఈ ఘనవిజయాన్ని వ్యక్తి గతంగా మా టీచర్స్ బృందంతో కలిసి హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కట్ల కిరణ్ కుమార్, కరస్పాండెంట్ ఎస్.జీవిత, అకాడమిక్ ఇంచార్జ్ ఎస్.పుష్పలత, ప్రేమ్ సాగర్,భాస్కర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు

**సూర్య కరీంనగర్**



కోరా జాన్సన్ స్కూల్‌లో ముందస్తు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఉగాది ప్రాముఖ్యతను తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. డైరెక్టర్లు విద్యార్థులకు పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. స్కూల్ ప్రాంగణం మామిడి తోరణాలు, వేప పువ్వులతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## పార్టీలకతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం

**సూర్య జమ్మికుంట**



పట్టణ అభివృద్ధిలో అన్ని పార్టీలకు కౌన్సిలర్లు ప్రజలు తనకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కోరారు. జమ్మికుంట మున్సిపాలిటీ పన్ను వసూలుతో పాటు పలు అంశాలలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన నేపథ్యంలో దానికి కారణమైన మున్సిపల్ కమిషనర్‌ను జమ్మికుంట పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్లకు పట్టణ ప్రజలు ప్రజాప్రతినిధులందరూ సంపూర్ణంగా సహకరించారని తెలిపారు. రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచినందుకు గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా మూడు కోట్ల నిధులు వస్తాయని తెలి పారు. ఇదే స్ఫూర్తితో జమ్మికుంట పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడానికి పార్టీలకతీతంగా కౌన్సిలర్లు అందరూ సహకరించాలని కోరారు. అందరూ ఐకమత్యంగా ఉంటేనే పట్టణం భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ వైస్ చైర్మన్ జావీద్ మేనేజర్ రాజిరెడ్డి కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి గ్రామ తొలి సర్పంచ్ మూగల సంజీవ రెడ్డి (95) అనారోగ్యంతో బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## హుజురాబాద్‌లో ఇఫ్తార్ విందు

**సూర్య, హుజురాబాద్**



రంజాన్ పండుగను పురస్కరించుకొని బుధవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందు జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, తహశీల్దార్ జక్కని నరేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరు అంజలి, కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉళ్లేంగుల సేవ ట్రస్ట్, ఇన్నా దేవాలపర్స్ ఆధ్వర్యంలో తోఫా పంపిణీ

**సూర్య తిమ్మాపూర్**



మహాత్మనగర్ గ్రామపంచాయతీలో ఉళ్లేంగుల సేవ ట్రస్ట్ చెర్మెన్ ఉళ్లేంగుల ఏకానందం ఆధ్వర్యంలో రంజాన్ కానుకగా ముస్లింలకు తోఫా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేవట్రస్టు డైరెక్టర్ ఉళ్లేంగుల నవీన్, అడిచెర్ల సత్యనారాయణ, ఎడ్ల అంజిరెడ్డి, నేదునూరి గంగారాజం, కళ్లెపెల్లి శ్రీనివాస్,బండారి కుమార్, గవ్వ వంశీధర్ రెడ్డి, మడుపు శ్రీనివాస్ రెడ్డి, రిజ్వాన్, లడ్డు, మైనారిటీ సోదరులు, సోదరీమణులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చికిత్స పొందుతూ యువకుని మృతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామానికి చెందిన దొడ్ల సంపత్ (25) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తాడు. గత కొద్ది రోజుల క్రితం వ్యవసాయ పనుల గురించి, ఇంటి నిర్మాణం గురించి అప్పుచేసి, అట్టి అప్పుని కట్టలేనని బాధపడుతూ ఈ నెల 17న మోతే గ్రామ శివారులో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశ్షడు. చికిత్స నిమిత్తం కరీంనగర్లో ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా, అట్టి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించినాడని మృతుని తల్లి దొడ్ల మల్లమ్మ పిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రంజాన్ ప్రార్థన స్థలాలను సందర్శించిన సీపీ గౌష్ ఆలం

## - భద్రతా ఏర్పాట్లపై అధికారులకు కీలక ఆదేశాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమీషనరు గౌష్ ఆలం బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంలో భాగంగా సీపీ నగరం లోని ఈ క్రింది ప్రధాన ప్రాంతాలను సందర్శించారు. సాలెహ్ నగర్ ఈద్గా , సప్తగిరి కాలనీ ఈద్గా, కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ ముందుగల ఈద్గాలతోపాటు పలు ప్రార్థనా స్థలాలను సీపీ సందర్శించారు. సందర్శన అనంతరం సీపీ స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రార్థనలు జరిగే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈద్గాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈద్గాల వైపు వచ్చే రహదారులలో ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు, అవసరమైన చోట ముందస్తుగా రూట్ డైవర్షన్ (దారి మళ్లింపు) చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ ఏసీపీని ఆదేశించారు. స్థానిక కమిటీలతో సమన్వయం చేసుకుంటూ పండుగను



శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా చూడాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో సీపీ వెంట స్థానిక ఏసీపీలు, సీఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### - యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలంధర్ రెడ్డి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల వ్యాప్తంగా మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రాయికల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో మొక్కజొన్న క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ. 2,400 ఉండగా,కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు బయట ప్రైవేట్ వ్యాపారులకు రూ.1,700 నుండి రూ.1,800 మధ్యలో అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రతి రైతు క్వింటాల్‌కు సుమారు 600 రూపాయల మేర భారీగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకుంటూ రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారని, ప్రభుత్వం స్పందించి తక్షణమే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం ఆలస్యం చేస్తే రైతులు మరింత ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ

**సూర్య కోరుట్ల**

పట్టణంలో అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్‌లోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి పైగా భక్తులు, 150 మంది హనుమాన్ దీక్షా పరులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల ఆశీస్సులు, దాతల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది. కార్యక్రమానికి ముందు దేవాలయంలో అర్చకులు మరియు దివాకర్ శర్మ ఆధ్వర్యంలో గోపూజ, అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఎవరూ ఆకలితో ఉండకూడదు అనే సేవా సంకల్పంతో అమావాస్య రోజున పితృదేవతల తృప్తి కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. భక్తుల సంతృప్తే కార్యక్రమానికి నిజమైన ఫలితమని పేర్కొన్నారు. అన్నదానం అన్నింటిలోకెల్లా ఉత్తమ దానం అని, భవిష్యత్తులో కూడా ప్రతి అమావాస్య రోజున పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఈ సేవను కొనసాగిస్తామని సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, తెడ్డు శ్రీజ విజయ్, సమితి అధ్యక్షుడు మంచాల జగన్, కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కోశాధికారి మంచాల రమేష్, సభ్యులు, స్వచ్ఛంద సేవకులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ రీసైక్లింగ్ దినోత్సవం

**సూర్య, రాయికల్**




మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ రీసైక్లింగ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో రీసైక్లింగ్ ప్రాముఖ్యతను,అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు పోస్టర్లు,నినాదాలు ద్వారా "రెడ్యూస్,రీస్,రీసైకిల్ సందేశాన్ని అందించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని,పర్యావరణాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు. రీసైక్లింగ్ చేయండి, భూమిని కాపాడండి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతాభావం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, రాజేందర్, వసంతరావు, లక్ష్మి,రాజశేఖర్, మహేష్,ఆనంద్, రాజన్న,రతిలాల్, బాలమురళి రజిత, మల్లారెడ్డి, శంకరయ్య,కృష్ణ ప్రసాద్,జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్రావుపేట ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది పండుగ సంబరాలు గ్రామ సర్పంచ్ కుమ్మరి సునీత వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండుగ శుభాకాంక్షలు తెలిపి,ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సర్పంచ్ సునీత వెంకటేష్ మాట్లాడుతూ ఉగాది పచ్చడి ఏవిధంగా అయితే షడ్రుచులతో తయారు చేస్తామో అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, ఐకమత్యం, మంచి నడవడిక,సహాయగుణం తో పాటు మంచిగా చదువుకున్నప్పుడు,ఉత్తమ విద్యార్థులు గా తీర్చబడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్మల గంగన్న,పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తారల సత్యవతి,అంగన్వాడీ టీచర్ పిట్టల ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆది వరాహస్వామి ఆలయానికి వీధి దీపాల ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ ఆదివరాహస్వామి దేవాలయానికి వెళ్లే దారిలో ఇకపై చీకటి సమస్య ఉండదు. గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక చొరవతో ప్రధాన రహదారి నుంచి ఆలయం వరకు వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. విద్యుత్ కాంట్రాక్టర్లు కుక్కల భూమయ్య, గుమ్మడి అంజయ్య, పిల్లి రాజు, చెప్పాల సమ్మయ్యల సహకారంతో అవసరమైన విద్యుత్ లైన్‌ను సమకూర్చి దీపాలను అమర్చారు. బుధవారం సాయంత్రం సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, ఆలయ ఈవో కాంతారెడ్డి చేతుల మీదుగా స్విచ్ ఆన్ చేసి ఈ దీపాలను లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ మార్గంలో వెలుతురు లేక భక్తులు రాత్రివేళల్లో ఆలయానికి వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వీధి దీపాల ఏర్పాటుకు ముందడుగు వేశారు. ఈ ఏర్పాటుతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇకపై భద్రతగా ఆలయ దర్శనం చేసుకోవచ్చని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు.

### - ప్రిన్సిపాల్ హర్షిత్ కౌర్ పర్యవేక్షణలో.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలో చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా పాఠశాల ప్రిన్సిపాల్ హర్షిత్ కౌర్ పర్యవేక్షణలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉగాది పండుగ ?షడ్రుచుల సమ్మేళనం – జీవిత పాఠం,?వేడుకల్లో భాగంగా సంప్రదాయబద్ధంగా ఉగాది పచ్చడిని తయారు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల ప్రాముఖ్యతను వివరించారు. తీపి, పులుపు, చేదు, ఉప్పు, వగరు,కారం వంటి షడ్రుచులు జీవితంలోని సుఖదుఃఖాలను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే గొప్ప సందేశాన్ని ఇస్తాయని వారు పేర్కొన్నారు. ?నూతన సంవత్సర ఆకాంక్షలు, విద్యార్థుల పురోగతి మరియు లక్ష్యాలను తెలుపుతూ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ప్రాంగణాన్ని మామిడి తోరణాలతో,రంగురంగుల ముగ్గులతో సుందరంగా అలంకరించారు. ?ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హర్షిత్ కౌర్ మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతిని గౌరవిస్తూనే,ఆధునిక విద్యలో రాణించాలని, నూతన సంవత్సరం సరికొత్త ఉత్సాహాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

## జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### - వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాట్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాపై పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించేందుకు టి. సృజన, వి. వినాయక్ లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 8008429738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు. జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతో పాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామన్నారు. కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## 185 ఖాళీ క్వార్టర్లు...తీసుకున్నవి 10 క్వార్టర్లు

### - ఎందుకు ఇన్ని క్వార్టర్లు ఖాళీ ఉన్నాయి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ లో 185 క్వార్టర్లు ఖాళీ ఉండగా కౌన్సలింగ్ లో ...తీసుకున్నవి 10 క్వార్టర్లు మాత్రమే. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 185 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 34 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 12 మంది ఉద్యోగులు హాజరై, 10 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్టేట్స్ జీఎం యం.రామ్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, ఎన్.శ్రీనివాస రావు, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, ఎస్టేట్స్ అధికారి ఎస్.శ్యామల, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య రెడ్డి, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులను నిరసిస్తూ పంచాయతీ కార్మికుల నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రజాపాలనంటే హక్కులు అడిగిన వారిపై అక్రమ అరెస్టులు,నిర్బంధాలు ప్రయోగించడమేనా అని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ అన్నారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ గ్రామపంచాయతీ కార్మికులు సిరిసిల్లలో నిరసన కార్యక్రమం చేపట్టారు.మంగళవారం రోజున గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమం వెళ్లిన వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం అమలు,మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సమ్మె చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రతి మండలంలోని టెంటు వద్దకు వచ్చి సంఘీభావం తెలిపి మేము అధికారంలోకి



వస్తే ఖచ్చితంగా కనీస వేతనం అమలు చేస్తామని, మల్టీపర్పస్ విధానం రద్దు చేస్తామని,గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తా మని,ప్రజా పాలన కొనసాగిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పటికీ రెండున్నర సంవత్సరాలు అయితుందని వాళ్ళు ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మిగిలిపోయాయని అన్నారు. మూడు మాసాల నుండి గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు రావడంలేదని,కార్మికులు ఫస్ట్ నుండి పనిచేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నట్లు తెలిపారు.కార్మికుల సమస్యలను,వేతనాలను వెంటనే అందించాలని పలు దఫాలుగా అధికారు లకు విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకపోవడంతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కార్మికులను దుర్మార్గంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని అన్నారు. గ్రామపంచా యతీ కార్మికులను వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలనీ,పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో గ్రామ పంచాయతీ కార్మికులందరూ రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి,సిఐటియు జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బోరా శ్రీనివాస్ గౌడ్, ముస్తాబాద్ అధ్యక్షులు గూడెం శీను,గంభీరావు పేట అధ్యక్షులు అంజయ్య, ఇల్లంతకుంట అధ్యక్షులు అల్కోజి మల్లయ్య,శ్రీనివాస్,రాజు, శంకర్,లక్ష్మి,మల్లవ్వ, రవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను సింగరేణిలో అమలు చేయవద్దని కోరుతూ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఐఎఫ్ టీయూ) ఆధ్వర్యంలో ఆర్జీ–3 జనరల్ మేనేజర్ మధుసూదన్ కి వినతి పత్రం అందచేశారు. గోదావరి బొగ్గు గాని కార్మిక సంఘం (ఐఎఫ్టియు) రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈ.రామకృష్ణ, ఐఎఫ్టీయు రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకన్న లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడుల సింగరేణిలో అమలు చేయవద్దని, ఈ లేబర్ కోడల వల్ల కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం కలుగుతుందని అన్నారు. కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కు వేతనాల పెంచుకునే హక్కు సమ్మె చేసే హక్కు తదితర హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని, ఈ యొక్క నాలుగు లేబర్ కోడులను ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎల్ బికెఎస్ రాష్ట్ర నాయకులు చింతల శేఖర్, పి శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు

**- ఎలిగేడు లో ఘనంగా పోచమ్మ బోనాలు - సర్పంచ్ కప్పల ప్రవీణ్**

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలంలో బుధవారం తెలంగాణలో ఉగాది పండుగకు ముందు గ్రామ దేవత పోచమ్మ తల్లికు ప్రతి యేటా నిర్వహించే సంప్రదాయ పండుగ 'పోచమ్మ బోనాలు' భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు కొత్త బట్టలు ధరించి, డప్పుల చప్పుళ్ల మధ్య బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా దేవాలయానికి చేరుకున్నారు. బోనం (అన్నం, బెల్లం, పెరుగు, నీరు)ను కుండలో వండి, వేప ఆకులు, పసుపు, కుంకుమలతో అలంకరించి అమ్మవారికి సమర్పించారు. మహిళలు శివశక్తుల రూపంలో ఆప కొమ్మలు పట్టుకుని, భక్తి భావంతో నృత్యాలు చేస్తూ బోనాలు సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామస్తులు తమ కుటుంబాల ఆయురారోగ్యాలు కాపాడాలని అమ్మవారిని మొక్కుకున్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నివారణకు, గ్రామాన్ని రక్షించే తల్లిగా పోచమ్మను భావిస్తూ ఈ పండుగను నిర్వహిస్తారు.పోచమ్మను గ్రామ రక్షక దేవతగా పూజిస్తూ ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం బోనాల పండుగను భక్తులు ఎంతో విశ్వాసంతో జరుపుకుంటున్నారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉప సర్పంచ్ నరేష్, శ్రీను, లచ్చయ్య, సాయిలు, చంద్ర మొగిలి, రాజమల్లు, నరేష్, రవి, గ్రామ ప్రజలు పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి:

**- సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి యాదవ్**

**సూర్య కోనరావుపేట**



రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వీరబోయిన తిరుపతి యాదవ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.., రాజకీయ లబ్ధి కోసం ప్రజా నాయకుడి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రభుత్వ విప్‌ఆది శ్రీనివాస్ ధరించే గడియారం విలువ కోటి రూపాయలంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ఇది పూర్తిగా ఫేక్ న్యూస్ అని ఆయన స్పష్టం చేశారు. ఈ అసత్య ప్రచారాల వెనుక మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుల పాత్ర ఉందని ఆరోపించారు. ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఎదిగిన బీసీ నాయకుడి ఎదుగుదలను ఓర్వలేకనే ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వాస్తవాలు నిర్ధారించుకోకుండా తప్పుడు వార్తలను ప్రసారం చేసిన టీవీ ఛానల్ యాజమాన్యం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిపై బురదజల్లడం దురదృష్టకరమని, రాజకీయాల్లో నిర్మాణాత్మక విమర్శలు ఉండాలి గానీ వ్యక్తిత్వ హననం సరికాదని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీర హనుమాన్ విజయ యాత్ర కరపత్రం ఆవిష్కరణ.

**- విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ పిలుపు.**

**సూర్య జగిత్యాల**

మార్చి 28న నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ జగిత్యాల శాఖ పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా విజయ యాత్ర కు సంబంధించి కరపత్రాన్ని బుధవారం విహెచ్ పి నాయకులు జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, ఉపాధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 28 శనివారం స్థానిక మడలేశ్వర స్వామి ఆలయం నుండి మంచినీళ్ళ బావి, టవర్ సర్కిల్, తహసిల్ చేరస్తా, జంబి గద్దె వరకు వీర హనుమాన్ విజయాత్ర జరుగునని, ఈ యాత్రలో హిందూ బంధువులు పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు కూడా హిందూ సంఘటితం కొరకే ఈ వీర హనుమాన్ విజయాత్రలో పాల్గొని హిందువుల ఐలోక్యతను చాటాలని వారు కోరారు ఈ కార్యక్రమములో జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, కోశాధికారి మామిడాల రాములు, బజరంగదళ్ నగర సంయోజక్ కనికరపు విశ్వనాథ్, నగర కార్యదర్శి వడ్లగట్ట భూమేష్, సత్సంగ్ ప్రముక్ అనుపురం శ్రీధర్, సేవా ప్రముక్ రాజేంద్రప్రసాద్, శైలజ, పద్మ, విశాలలక్ష్మీ, భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు, ఆన్కార్ సుధాకర్, వేముల సంతోష్ కౌన్సిలర్స్ ఆరువ లక్ష్మి, నాగరాజు, శ్రీనివాస్, శ్రీధర్, కోరుకంటి సాయి, బిట్టు, రాజేందర్,అనిల్, చిరంజీవి, వెంకటేష్,బడే శంకర్, బిక్షపతి, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## రంజాన్ వేళ పోలీసుల అలర్ట్..

**- ముస్లిం మతపెద్దలతో శాంతి కమిటీ సమావేశం**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్డీపిఓ శ్రీనివాసులు, సీఐ వీర ప్రసాద్, ఎస్ఐ ఎల్ల గౌడ్ హాజరై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్డీపిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పండుగ పూట ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అపోహలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ఏదైనా అనుమానాస్పద అంశాలు దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సిఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ పండుగ ప్రార్థనల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మత పెద్దలు స్పందిస్తూ..పోలీసు యంత్రాంగానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని, పండుగను ఘనంగా, ప్రశాంతంగా నిర్వహించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పలువురు మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల పథకం కు ఉచితంగా స్తంభాలు మీటర్లు ఇవ్వాలి.

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన నలభై అయిదు ఇంటి నిర్మాణం లకు సంబంధించిన వాటికి గ్రామంలో ముప్పది వరకు వివిధ స్థాయిల్లో పూర్తి కావస్తున్నా తరుణములో వాటికి విద్యుత్ మీటర్లు, ఉచితంగా ఇవ్వాలని విద్యుత్ శాఖ ఏ ఈ నవీన్ కు గ్రామ 8వార్డ్ సభ్యులు బుస గంగా మల్లయ్య,3వ వార్డ్ సభ్యులు అనుమల్ల రమ సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణంముల వరకు విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే విద్యుత్ స్తంభాలు వేయాలని,వాటికి వైయిరింగ్ చేయడంతో పాటు లబ్ధిదారులకు అందరికీ ఉచితంగా విద్యుత్ మీటర్ల ను అందచేయలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనుమల్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు.



## ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని గుడికోట ఆవరణలో ధూప దీప నైవేద్య అర్చకుల సమావేశం నిర్వహించారు. ఇందులో ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా మంగోలి సతీష్ శర్మ, ఉపాధ్యక్షులుగా తిరునగరి గోవిందరాజస్వామి,కార్యదర్శిగా కోటగిరి శ్రీనివాస్, కోశాధికారిగా జక్కాపురం శ్రీనివాస్,సలహాదారులుగా దేవుని నారాయణ,ప్రత్యేక సలహాదారులుగా చిలుకమర్రి శ్యాంసుందర్ చారిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు అజయ్ కుమార్,చెరుకు శివశర్మ,గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### - బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



**సూర్య-గోదావరిఖని:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రామగుండం నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి బుధవారం తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా వంటి పథకాలు ఇంకా అమలులోకి రాలేదని అన్నారు. ఉమ్మడి రామగుండం మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా సమయానికి అందకపోవడంతో అప్పుల పై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆసరా పెన్షన్లు అందడం లేదని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. పేదలకు గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల మంజూరు ప్రక్రియ ఆలస్యమవుతోందని, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఇచ్చిన దరఖాస్తులు ఇంకా పరిష్కారం కాలేదని అన్నారు. వాటిని తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని సంధ్యారాణి అధికారులను కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, వీధి దీపాల సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను కోరారు. బీజేపీ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, గుండెబోయిన భూమయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి, సుల్వ లక్ష్మీనరసయ్య, కోడూరి రమేష్, మాదరబోయిన రాకేష్, రామగిరి నరేష్, పాకాల నరసింహారెడ్డి, ఎల్తూరి సరిత, ఎల్తూరి రాజయ్య, అంకరి భరత్, ఆకునూరి రమేష్, కొమురవెల్లి విశ్వనాథ్, ఇరుగురాళ శివ, ఆలకుంట మహేష్, గోగుల రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్

### - జీఎం సుంకర, జీఎం కొలిపాక



**సూర్య, సెంటినరీ కాలనీ** రంజాన్ పర్వదినం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని జీఎంలు సుంకర మధుసూదన్(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వరరావు(ఏపిఎ) అన్నారు. అడ్రియాల ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగుల కోసం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందు కు జీఎంలు సుంకర మధుసూదన్(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వరరావు(ఏపిఎ) హాజరై మాట్లాడారు. రంజాన్ పర్వదినాన ఉపవాసం, ఆత్మపరిశీలన, సహనానికి సంకేతమని అన్నారు. వివిధ మతాలకు చెందిన ప్రజలు పరస్పరం గౌరవం తో కలిసి జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని ఆయన సూచించారు. ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచేందుకు అన్ని విభాగాల ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం మత సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించేలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఏ ఎస్వోటు జీఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ కె. యాదయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి. రఘురామ్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, క్వాలిటీ డీజీఎం బి.వి. సత్యనారాయణ, ఎన్విరాన్‌మెంట్ డీజీఎం రాజారెడ్డి, మేనేజర్ పెంచలయ్య, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ గంగాధర్‌తో పాటు ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఎకో ఫ్రెండ్లీ పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలి

### - నేషనల్ గ్రీన్ కార్ప్స్ ప్రాజెక్టు అధికారి బి.విద్యాసాగర్



**సూర్య, సెంటినరీ కాలనీ** ప్రతి విద్యార్థి ఎకో ఫ్రెండ్లీ పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, దీనిలో భాగంగానే నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమాలు కళాశాలల్లో పది రోజుల పాటు నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర నేషనల్ గ్రీన్ కార్ప్స్ ప్రాజెక్టు అధికారి బి విద్యాసాగర్ అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను బుధవారం విద్యాసాగర్ పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొంటున్న విద్యార్థులనుద్దేశించి విద్యాసాగర్ మాట్లాడుతూ పర్యావరణ అభివృద్ధి ముఖ్యమన్నారు. పర్యావరణంతో విద్యార్థులు మమేకం కావాలన్నారు. విరివిగా చెట్లను పెంచాలని, వ్యర్థ పదార్థాలను తిరిగి ఉపయోగించుకునే విధంగా రూపకల్పన చేయాలని సూచించారు. భవిష్యత్తు తరాల వారికి చక్కటి పర్యావరణాన్ని అందించాలన్నారు. లేని పక్షంలో ఆక్సిజన్ సిలిండర్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు మట్టితో విగ్రహాల తయారి, సీడ్ బాల్స్ తయారీ, బట్ట సంచుల తయారీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, కాంట్రాక్టు అధ్యాపకులు కావ్య, పింగిళి క ష్ణారెడ్డి, శంకర్, మహేందర్, తదితరులు పాల్గోన్నారు.

## వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

### - మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోలు చేయాలి.

### - బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ



**సూర్య జగిత్యాల** వడగండ్ల వానతో జగిత్యాల జిల్లాలోని రాయికల్ , సారంగపూర్ మండలాల్లో రైతులు పెద్ద ఎత్తున పంట నష్టపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. బుధవారం శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. అధికారులు వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మొక్కజొన్న పంటకు మద్దతు ధర ఇస్తామనడంతో రైతులు పెద్ద ఎత్తున 8 లక్షల ఎకరాల్లో పంట పండిస్తే, ఈ ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వకుండా చేతులెత్తేసిందని ఎల్. రమణ దుయ్యబట్టారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోడంతో రైతులు బయట మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మద్దతు ధర రూ.2,400 చొప్పున మొక్కజొన్న కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై తప్పుడు ప్రచారాలు ఆపాలి

### - మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్



**సూర్య, వేములవాడ** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌పై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ ధరించే వాచ్ కోటి రూపాయలదని కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా, వివిధ ఛానళ్లలో ఫేక్ న్యూస్ ద్వారా ప్రచారం చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఈ నకిలీ ప్రచారాల వెనుక కేటీఆర్, హరీష్ రావుల హస్తముందని ఆరోపించారు. ప్రజల్లో నిత్యం ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజానాయకుడైన ఆది శ్రీనివాస్‌పై బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సాధారణ కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, నేడు ప్రభుత్వ విప్‌గా రాష్ట్రవ్యాప్తంగా మన్ననలు పొందుతున్న నాయకుడు ఆది శ్రీనివాస్ అని కొనియాడారు. బీసీ నాయకుడిగా ఎదుగుతున్న ఆయనపై అసత్య ప్రచారాలు చేయడం దురదృష్టకరం అని అన్నారు. తప్పుడు వార్తలను ప్రసారం చేసిన టీవీ యాజమాన్యం వెంటనే క్షమాపణలు చెప్పాలని కనికరపు రాకేష్ డిమాండ్ చేశారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డైరెక్టర్ లకు వినతి



**సూర్య, సెంటినరీ కాలనీ** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఎలక్ట్రికల్ ఫోర్మేన్ డిప్లొమా హోల్డర్స్ అండర్ గ్రౌండ్ నుండి సర్ఫేస్ ట్రాన్స్ఫర్స్ కోసం డైరెక్టర్ లు మోకాళ్ళ తిరుమలరావు (ఈఅండ్ఎం), గౌతమ్ పోట్రు(పా) లకు వినతిపత్రం అందజేశారు. సీనియారిటీ ప్రాతిపదికన వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని యాజమాన్యం తెలపడం జరిగిందని తెలిపారు. దీనికి గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, కొత్తగూడెం బ్రాంచ్ సెక్రటరీ రమణమూర్తి త్వరలో వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అన్ని ఏరియాల ఎలక్ట్రికల్ ఫోర్మేన్ డిప్లొమా హోల్డర్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బాలల పరిరక్షణ అందరి బాధ్యత



**సూర్య,రాయికల్** రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీని తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎమ్ చందన ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఏర్పాటు చేసారు.ఇట్టి కమిటీ16 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి పిల్లల యొక్క హక్కులను కాపాడడం,వారి యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా ఈ కమిటీ పని చేయాలని గ్రామ సభలో తీర్మానం చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ మెంబర్ ఎం చందన మాట్లాడుతూ ఈ కమిటీ ద్వారా గ్రామంలో ఉన్న బాలికలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వారి యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా,గ్రామంలో ప్రమాదకరమైనటువంటి వస్తువులను తొలగించి,ప్రతి ఒక్కరూ గర్భవతి అయిన ప్రతి ఒక్కరూ సంబంధిత శాఖలో నమోదు చేసుకోవడమే కాక పుట్టిన పిల్లలకి ఇమ్యునైజేషన్ చేయించుకోవాలని,ప్రతి ఒక్క పిల్లలు స్కూల్లో తప్పకుండా నమోదు చేసుకోవడంతో పాటు డ్రాఫ్ అవుట్ లేకుండా చూడాలని పేర్కొన్నారు.మన యొక్క పిల్లలని మనమే సంరక్షించుకోవాలని,పిల్లల యొక్క హక్కులను లేకుంటే పిల్లలను ఎవరైనా ఇబ్బంది చేసినట్టు మీ దృష్టికి వస్తే మా కమిషన్ కు తెలియజేయాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ శివకుమార్,సిడిపిఓ మమత,రూరల్ సీఐ సుధాకర్,జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్, డిహెచ్ఈడబ్ల్యు కోఆర్డినేటర్ కొండయ్య,సూపర్వైజర్ అనూహ్య,గ్రామ సర్పంచ్ పరాచ శంకర్, ఉప సర్పంచ్ కుర్ర మల్లయ్య,గ్రామ కార్యదర్శి మౌనిక,ఐకెపి సీఏ దేవరావు,స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## విక్కుర్తి లక్ష్మీనారాయణకు 'ఉగాది పురస్కారం'

### - గౌడ సంఘం సంఘం ఆధ్వర్యంలో ఘన సత్కారం

**సూర్య,వేములవాడ** సాహితీ కళా సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన 'ఉగాది పురస్కార అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడకు చెందిన గోపా, రేణుక మాత గౌడ సంఘం సభ్యులు ఆయనను మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే కాకుండా, సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని సంఘం నాయకులు కొనియాడారు. లక్ష్మీనారాయణ ఇలాంటి మరెన్నో అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ గోపా అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్, రేణుక మాత గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని ఎల్లా గౌడ్, కార్యదర్శి వెంగల శ్రీకాంత్ గౌడ్, పులి రాజు గౌడ్, బాలసాని తిరుపతి గౌడ్, రాంగోపాల్ గౌడ్, వంగ తిరుపతి గౌడ్, ఇగోళ్లపు శ్రీనివాస్ గౌడ్, పంజాల వెంకటేశ్వర్లు, వికృతి అరుణాద్రి గౌడ్, గణేష్, వెంకన్న తదితర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఎల్పిజి సిలిండర్ల బుకింగ్ క్యాన్సల్

**- గ్యాస్ సిలిండర్ కోసం వినియోగదారుల కష్టాలు - హెచ్.పీ గ్యాస్ డీలర్ వద్ద గృహ వినియోగదారుల పడిగాపులు**

**- 700 సిలిండర్లు బుకింగ్ క్యాన్సల్ అయ్యాయని డీలర్ సమాధానం**

**- మళ్లీ సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్న వినియోగదారులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలో హెచ్పీ గ్యాస్ వినియోగదారులు డొమెస్టిక్ గ్యాస్ కోసం అష్ట కష్టాలు పడుతున్నారు. ఆన్లైన్ ద్వారా బుక్ చేసిన 700 సిలిండర్లు క్యాన్సిల్ అయ్యాయని డీలర్ చెప్పడంతో ఏం చేయాలో పాలు పోక వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్ యుద్ధ నేపథ్యంలో చోటు చేసుకున్న పరిణామంతో దేశవ్యాప్తంగా ఎల్పిజి గ్యాస్ కొరత వేధిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిరిసిల్ల పట్టణంలోని రాజరాజేశ్వర హెచ్పి గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 11,12 న ఆన్లైన్లో బుక్ చేసుకున్న 700 సిలిండర్లు బుకింగ్ క్యాన్సల్ అయ్యాయని డీలర్ చెప్పడంతో ఏం చేయాలో పాలు పోక వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**- సిలిండర్ డెలివరీ అయినట్టు మెసేజ్**

**- సాఫ్ట్వేర్ లోపమని సమాధానం ఇస్తున్న డీలర్**




హెచ్.పీ గ్యాస్ సిలిండర్ కోసం ఈ నెల 11,12 తేదీలలో ఆన్లైన్ ద్వారా వినియోగదారులు బుక్ చేసుకున్న సిలిండర్లకు అదే రోజు డెలివరీ అయినట్లు వినియోగదారులకు మెసేజ్ వచ్చింది. హెచ్.పీ గ్యాస్ వెబ్సైట్లో సైతం సిలిండర్ డెలివరీ అయినట్లు ఇన్వాయిస్ కూడా చూపిస్తోంది. దీంతో తమకు సిలిండర్ డెలివరీ కాకుండా డెలివరీ అయినట్టు మెసేజ్ వచ్చిందంటూ వినియోగదారులు డీలర్ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. అయితే సాఫ్ట్వేర్ లోపంతోనే గ్యాస్ వినియోగదారుల బుకింగ్లు 700 మంది వరకు క్యాన్సల్ అయ్యాయని రాజరాజేశ్వర గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు వెల్లడించారు. సిలిండర్ల డెలివరీ కోసం వినియోగదారులు ఏజెన్సీకి వస్తున్నారని తమకు ఏమి చేయాలో పాలుపోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**- ప్రత్యామ్నయం చూపించాలి**

**- డొమెస్టిక్ వినియోగదారులు**

సిరిసిల్ల పట్టణంలోని రాజరాజేశ్వర హెచ్పి గ్యాస్ ఏజెన్సీలో సిలిండర్ బుకింగ్ క్యాన్సల్ అయిన వారికి మరో 25 రోజుల వరకు సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం లేకపోవడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు సిలిండర్ ఇవ్వకుండా సిలిండర్ డెలివరీ అయినట్టు మెసేజ్ ఎలా వస్తుంది అంటూ



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అధికారులు స్పందించి సాఫ్ట్వేర్ లోపాన్ని సవరించాలని, తమకు సిలిండర్లు అందించాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**- ఓవర్ బుకింగ్ వల్ల సాఫ్ట్వేర్ లోపం ఏర్పడింది**

**- జిల్లా పౌరసరఫరాల అధికారి బుచ్చిబాబు**

యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత ఉంటుందేమో అని ఆందోళనతో వినియోగదారులు ఓవర్ బుకింగ్ చేయడంతో సాఫ్ట్వేర్ లోపం ఏర్పడిందని జిల్లా పౌరసరఫరాల అధికారి బుచ్చిబాబు తెలిపారు. ఈ విషయంపై గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడామని ఆయన వెల్లడించారు. వినియోగదారులు ఎవరికైనా గ్యాస్ అత్యవసరమైతే తమను సంప్రదించాలని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి సిలిండర్ అందించే ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం

**సూర్య గంగాధర**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా గంగాధర మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంకిడి సంధ్యా రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని పరిశు భ్రంగా ఉంచడం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిరంతరం శ్రమిస్తున్న కార్మికులు గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు పారిశుద్ధ్య కార్మికుల చేస్తున్న సేవలు వెలకట్టలేనివని వారిని గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు అనంతరం సిబ్బందికి శాలువాలతో సత్కరించారు. సిబ్బందికి ఆశా వర్కర్ తో రక్త బీపీ షుగర్ పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి అసిఫ్ పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలుబుధవారం జరిగాయి. విద్యార్థులు షేడ్రుచులతో పచ్చడి తయారు చేసి ఒకరినొకరు ఆప్యాయతతో పంచుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరంలో మంచి విద్యను పొందాలని ఆకాంక్షిచారు. విద్యారులకు ఉగాది ప్రత్యేకతను వివరించారు. జీవితంలో కష్టాలు, సుఖాలు, ఒడు దొడుకులు తో మిలితమై ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు స్వప్న, నరేంద్ర విద్యాలయం పాఠశాల యాజమాన్యం జీ. రాజేశం, జీ. గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయా బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




## నవోదయకు కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు ఎంపిక

**సూర్య రుద్రంగి**





రుద్రంగి మండల కేంద్రం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన ఇద్దరు 5వ తరగతి విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయ సమితికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయ సమితి ప్రవేశ పరీక్షలు నిర్వహించగా బుధవారం ఫలితాలు విడుదలైయ్యాయని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన 5వ తరగతి విద్యార్థులు అల్లురి ఆరాధ్య, ఎర్రం శివాన్స్ ఉత్తమ ప్రతిభ కనబరిచి 6వ తరగతికి ఎంపిక అయ్యారని తెలిపారు. నవోదయకు అర్హత సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## నవోదయలో సీటు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

**సూర్య కోరుట్ల**



మండలంలోని పైడిమడుగు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని దొమ్మాటి మాన్విత ప్రతిభ చాటింది. ఐదవ తరగతి చదువుతున్న మాన్విత, ఇటీవల విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో 92.5 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 18వ ర్యాంకు పొందింది. ఈ ప్రతిభతో ఆమె నవోదయ పాఠశాలలో ప్రవేశానికి ఎంపికైంది. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల నుంచి ఇలాంటి ఫలితం రావడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం మాన్వితను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు..

**- సర్పంచ్ మల్లుగారి పద్మ**

**సూర్య గంభీరావుపేట**



తాగునీటి సమస్య తలెత్తకుండా నివారణ చర్యలు తీసుకుంటున్నామని గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 11వ వార్డులో నీటి ఎద్దడి సమస్య ఉన్నందున గ్రామపంచాయతీ నిధులతో నూతనంగా బోరు వేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవసాని కృష్ణ, కరువారి శంకర్ కాలానివాసులు తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం..

**- బిజెపి మండల అధ్యక్షుడు.. ఎడపల్లి పరశురామ్..**

**సూర్య బోయినపల్లి..**



మండలంలోనిమల్కాపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దుంపటి సత్తమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మరణించడంతో భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ , బీజేపీ మల్కాపూర్ గ్రామ శాఖ నాయకులు వారి కుటుంబానికి 5,000/- ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అమీరి శెట్టి గంగయ్య, పబ్బల వినోద్ ,బొంగోని ప్రదీప్ ,బొంగోని వినయ్, అమీరి శెట్టి అంజయ్య, ప్రసాద్, పబల్ల మహేష్ ,మునిందర్ , మల్లేష్, మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో లక్ష్మీ దేవర అమ్మవారికి మాజీ సర్పంచ్ దంపతుల ప్రత్యేక పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో నిర్వహిస్తున్న లక్ష్మీ దేవర అమ్మవారి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బుర్ర పద్మ -- శంకర్ గౌడ్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాల సందర్భంగా బుధవారం లక్ష్మీ దేవర అమ్మవారిని గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లి ఇంటింటి దర్శనం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని ఘనంగా ఆహ్వానించి పూజలు చేశారు. అమ్మవారు తమ ఇంటికి విచ్చేసిన సంద ర్భంగా మాజీ సర్పంచ్ దంపతులు హారతి ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి, నైవేద్యాలు సమర్పించి భక్తి భావంతో ప్రార్థనలు చేశారు. కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు కూడా పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ముదిరాజ్ సంఘం సభ్యులు, మహిళలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయి.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆగవు

**- సిఐటియు**

**సూర్య, హుజురాబాద్**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ధర్నాకు వెళ్లే నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తే ఉద్యమాలు ఆగవని సిఐటియు నాయకులు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఐటియు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చలో హైదరాబాద్ కార్యక్రమశీ సందర్భంగా నాయకులను అక్రమ అరెస్టులు చేశారని, ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర నాయకులు అందరిని అరెస్టు చేసి, ధర్నాను విచ్చిన్నాం చేశారని అన్నారు. న్యాయమైన కోర్కెల సాధన కోసం వెళ్తున్న వారిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తున్నామని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ కదిరే రమేష్, మండల అధ్యక్షులు ఆకునూరు సుధాకర్, బిక్షపతి, చొప్పదండి బిక్షపతి, వంశీ, నవీన్, ముద్దమల్ల రవి, మాడుగుల ఉమా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వార్పర్ టు వైస్ ఛైర్మన్

## - సిరిసిల్ల వైస్ చైర్మన్‌గా దార్ల సందీప్ స్ఫూర్తి ప్రస్థానం!

## - సామాన్య నేత కార్మికుడి నుంచి అసామాన్య నాయకుడిగా ఎదిగిన యువ కిశోరం

## - 34వ వార్డు అభివృద్ధి ప్రదాత - కష్టకాలంలో ఆదుకునే ఆపద్భాంధవుడు

## - సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు.. కరోనా వేళ ప్రాణాలకు తెగించి సాయం

## - ప్రజాసేవ, కేటీఆర్ ఆశీస్సులే తనను ఈ స్థాయికి చేర్చాయన్న దార్ల సందీప్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సామాన్య నేత కార్మిక కుటుంబం నుంచి ప్రజా క్షేత్రంలో అసామాన్య నాయకుడిగా ఎదిగారు దార్ల సందీప్. ఒకప్పుడు పవర్‌లూమ్ పరిశ్రమ లో వార్పిన్ కార్మికుడిగా పనిచేసిన ఆ చేతులే.. నేడు సిరిసిల్ల మున్సిపాలిటీ తలరాతను మారు స్తున్నాయి. నేత కార్మికుడి స్థాయి నుంచి సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ స్థాయికి ఎదిగిన 34వ వార్డు కౌన్సిలర్ దార్ల సందీప్ ప్రస్థానం నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి గాథ. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తే నాయకుడిగా ప్రజలు బ్రహ్మరథం పడతారని ఆయన నిరూపించారు.

**- కార్మిక వాడల నుంచి కౌన్సిల్ హాల్ వరకు...**

ఒకప్పుడు వార్పింగ్ మిషన్ల దగ్గర పని చేస్తూ నేత కార్మికుల కష్టాలను కళ్లారా చూసిన సందీప్, వారి సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చారు. 15 ఏళ్ల క్రితం టీడీపీ లో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి.. తదనంతరం బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీలో కొన సాగుతూ కార్మిక వాడల రూపురేఖలు మార్చాలనే తపనతో కౌన్సిలర్‌గా గెలుపొందారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన రెండవ విడత ఎన్నికల్లో ప్రజాభిమానంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పదవి అంటే అధికారం కాదు, అంకితభావంతో చేసే సేవ అని నిరూపిస్తూ ముచ్చటగా మూడోసారి కౌన్సిలర్‌గా గెలిచి, నేడు ఏకంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పీఠాన్ని అధిరోహించారు.

**- అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్... 34వ వార్డు**

మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్



సహకారంతో గత పదేళ్లలో 34వ వార్డు (బీ.వై.నగర్)ను మౌలిక సదుపాయాల్లో ఆదర్శం గా నిలిపారు.వార్డులో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణం, 85 శాతం సీసీ డ్రైనేజీ పనులు పూర్తి చేసి మురికికూపాలకు స్వస్తి పలికారు. పెద్ద మురికి కాలువ పక్కన సీసీ రోడ్డు వేసి, సైడ్ వాల్స్ కు అలంకరణ లైట్లతో సుందరీకరించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నల్లాలు, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అదనంగా 17 కొత్త బోర్లు వేయించారు.వార్డు అంతటా సీసీ కెమెరాలు, పబ్లిక్ సౌండ్ సిస్టమ్ మైకులు ఏర్పాటుచేసి వార్డు పరిధిలో భద్రతకు పెద్దపీట వేశారు. క్రీడా ప్రాంగణాల్లో హైమాస్ట్ లైట్లు, ప్రజల ఆరోగ్యం కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు.అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశారు. 1,058 మందికి ఆసరా పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, బీసీ లోన్లు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు.బి వై నగర్ లోని సర్వే నంబర్ 703లో నివసిస్తున్న వార్డు ప్రజలందరికీ ప్రభుత్వ పట్టాలు ఇప్పించి స్థిరాస్తి హక్కులు కల్పించారు.

**- మనసున్న మారాజు... సొంత ఖర్చుతో సేవలు**

పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న సందీప్, తన సొంత ఆదాయం నుంచి కూడా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి తన సొంత ఖర్చుతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు.వార్డులో ఎవరైనా అనాథలు మరణిస్తే, వారి అంతిమ సంస్కారాల కోసం గౌరవప్రదమైన వసతి కల్పించేందుకు 'అమ్మ నిలయం' నిర్మించి మానవత్వాన్ని చాటుకున్నారు. కరోనా లాక్ డౌన్ కష్టకాలంలో ప్రాణాలకు తెగించి వార్డు ప్రజలకు నిత్యావసరాలు అందిస్తూ అండగా నిలిచారు. బంగారు మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి ప్రత్యేక సహకారం అందించారు.

**- చేసిన సేవే...**

**కేటీఆర్ అండదండలతోనే వైస్ చైర్మన్ పదవి**

**- దార్ల సందీప్, సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్**



పేద నేత కార్మిక కుటుంబంలో పుట్టిన నన్ను ఈ రోజు వైస్ చైర్మన్ స్థాయికి తీసు కువచ్చింది ప్రజలు నాపై పెట్టుకున్న అభిమానమే. ఆపదలో అండగా నిలిస్తే ఏ నాయకుడినైనా ప్రజలు బ్రహ్మరథం పడతారు. నన్ను మున్సిపల్ వైస్ చైర్మన్ గా చేసిన కేటీఆర్ గారికి, వార్డు ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటాను. 34వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దినట్లే, కేటీఆర్ నాయకత్వంలో సిరిసిల్ల పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు వరు సలో నిలపడమే నా ముందున్న లక్ష్యం."









## తడిచెత్త పొడిచెత్త వేరుచేయడంపై ప్రజలకు అవగాహన

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగం గా బుధవారం 9వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,కమిషనర్ కీర్తి నాగరాజు,కౌన్సిలర్ బత్తిని మహేశ్వరిలు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగా హన కల్పించారు.ఈ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. తవ్విన సిసి రోడ్లు,డ్రైనేజీ పూడికతీత,పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనుల ను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని నాగరాజు,మచ్చ శేఖర్,బత్తిని భూమయ్య,రాజేష్,బొద్దుల శివ,వార్డు అధికారి సుష్మ, ఆర్పి శ్యామల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పదవ తరగతి వార్షిక పరీ క్షల సందర్భంగా బుధవారం జగిత్యాలలోని ప్రభుత్వ పాఠ శాల (పురానిపేట) పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రా ల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపా యాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించా రు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగు నీరు, శౌచాలయాల నిర్వహణ సక్ర మంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రా నిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, బాధ్యతగా నిర్వ హించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్క రించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయాత్ర కరపత్రం ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28 శనివారం రోజున జరిగే వీర హనుమాన్ విజయయాత్ర కరపత్రాన్ని జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ ఉపాధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 28 శనివారం రోజున స్థానిక మడలేశ్వర స్వామి ఆలయం నుండి మంచినీళ్ల బావి, టవ ర్ సర్కిల్, తహసిల్ చేరస్తా, జంబి గద్దె వరకు వీర హనుమాన్ విజయాత్ర జరుగునని, ఈ యాత్రలో హిందూ బంధువులు పార్టీలకు అతీతంగా పాల్గొ ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు కూడా హిందూ సంఘటితం కొరకే ఈ వీర హనుమాన్ విజయాత్రలో పాల్గొని హిందువుల ఐక్యతను చాటాలని వారు కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, కోశాధికారి మామిడాల రాములు, బజరంగదళ్ నగర సంయోజక్ కనికరపు విశ్వనాథ్, నగర కార్యదర్శి వడ్లగట్ల భూమేష్, సత్సంగ్ ప్రముక్ అనుపురం శ్రీధర్, సేవా ప్రముక్ రాజేంద్రప్రసాద్, శైలజ, పద్మ, విశాలలక్ష్మీ,భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, అంకరి సుధాకర్ వేముల సంతోష్ కౌన్సిలర్స్ ఆరువ లక్ష్మి, నాగరాజు, శ్రీనివాస్, శ్రీధర్, కోరుకంటి సాయి, బిట్టు, రాజేందర్,అనిల్, చిరంజీవి, వెంకటేష్, బదే శంకర్, బిక్షపతి పాల్గొన్నారు.



## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**- అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా అన్నదానం**

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల జగన్ గౌడ్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన మైలారపు రాంబాబు, పుల్ల జగన్ గౌడ్, పుల్ల శ్రీనివాస్ గౌడ్‌లను శాలువాతో సన్మానించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ ప్రజలు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్జీ-3 డివిజన్‌లో పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్‌లోని సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటి యుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గనులపై అధికారులకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. స్ట్రక్చర్ మీటింగ్‌లో ఒప్పందం అయిన డిమాండ్లను వెంటనే అమలు చేయడం, మెడికల్ బోర్డు పునఃప్రారంభం, కార్మికుల సొంత ఇంటి కల పథకం అమలు, ఇన్కమ్ టాక్స్ పెర్క్‌పై అలవెన్స్ తిరిగి చెల్లింపు, నూతన బొగ్గు గనులు ప్రారంభించడం, తదితర డిమాండ్‌లను పరిష్కరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ ఏం.ఆర్. సి.రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డి.టి.రావు, ట్రెజరర్ వెంకటస్వామి, మీడియా ఇన్‌ఛార్జి పరిపూర్ణ చారి, ఆర్గనైజ్ సెక్రటరీ మల్లేష్, రంజిత్, ట్రేడ్స్ మేన్ ఇన్‌ఛార్జి సంతోష్, ఓసీపీ-1 నాన్ ఆపరేషన్ ఫిట్ సెక్రటరీ నక్క రమేష్, కెవిఎన్ రెడ్డి శ్రీనివాస్, సళ్ళ శేఖర్, పంజా రవి భాస్కర్, అడ్రియాల ఫిట్ సెక్రటరీ గంగాధర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కేత శ్రీనివాస్, రమేష్, మహేష్, ఓసీపీ-2 ఫిట్ సెక్రటరీ సురేష్, ఫిట్ సెక్రటరీ పోశం, తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం మహిళకు జాతీయ వేదికపై గుర్తింపు

## - అమృత్ మిత్ర మహోత్సవ్‌లో మెరిసిన బూర్గుల అనిత

**సూర్య-గోదావరిఖని:**



దేశ రాజధాని న్యూ ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన అమృత్ మిత్ర మహోత్సవ్‌లో రామగుండం నగర పాలక సంస్థకు చెందిన బూర్గుల అనిత పాల్గొని ప్రతిభ చాటారు. తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల నుండి ఎంపిక చేసిన ఐదుగురిలో అనితకు అవకాశం లభించడం విశేషం. గోదావరిఖని పట్టణం 59వ డివిజన్ మార్గదర్శి స్లమ్ సమాఖ్య పరిధిలోని సరస్వతి మహిళా పొదుపు సంఘానికి చెందిన అనిత, అమృత్ మిత్రగా ఎంపికై గత కొంతకాలంగా స్థానిక దుర్గానగర్ అమృత్ పార్క్‌లో సేవలందిస్తున్నారు. ఈ నెల 13న న్యూ ఢిల్లీలోని భారత మండపంలో జరిగిన మహోత్సవ్‌లో ఆమె పాల్గొని నగరానికి గౌరవం తీసుకువచ్చారు. న్యూ ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన అనంతరం బుధవారం రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కమిషనర్ జె.అరుణలను అనిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను అభినందిస్తూ, ఇతర మహిళలకు ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా తమ నైపుణ్యాలు, ప్రతిభను అభివృద్ధి చేసుకుని ఉపాధి పొందాలని, ఆర్థికంగా బలోపేతం కావాలని వారు సూచించారు. ఆసక్తి ఉన్న మహిళలను అమృత్ మిత్రలుగా ఎంపిక చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మరిన్ని మహిళలు ముందుకు రావాలని మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ లోకి బర్ల శ్రీనివాస్ కు గ్రీన్ సిగ్నల్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన బర్ల శ్రీనివాస్ పై కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ ఎత్తి వేసింది. ఈ మేరకు బుధవారం ఆయన పై ఉన్న సస్పెన్షన్ ను ఎత్తి వేస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ నిర్ణయం తీసుకున్నారు. గత కొన్ని నెలల క్రితం ఈయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం విదితమే. రాజకీయంగా ఎదుగుతున్న ఇతనిని పార్టీ నుంచి వేరు చేయాలని ఒక వర్గం నాయకులు సస్పెన్షన్ చేయించారు. అయినప్పటికీ బర్ల శ్రీనివాస్ ఓపికతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు వెన్నంటు ఉన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేయడం లేదని తెలుసుకొని తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు హర్షం వెళ్లబుచ్చారు.



# ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

## - గంభీరావుపేట షాదీఖానాలో రంజాన్ తోఫా పంపిణీ

## - ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా మైనారిటీ అధికారి భారతి

**సూర్య, గంభీరావుపేట**

రంజాన్ పండుగను పురస్కరించుకుని బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదీఖానాలో ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి భారతి, తహసిల్దార్ మారుతీ రెడ్డి లు హాజరై ముస్లీం లకు తోఫా ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి ముస్లిం కుటుంబాలు ఆనందంగా రంజాన్ పండుగ జరుపుకునేందుకు ప్రభుత్వం ఈ సహాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐపి అనిల్ కుమార్, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నరసయ్య గౌడ్, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు, ఎగదండి స్వామి, అర్జున్, దేవరాజ్, ఆర్ ఐ సత్యం,ప్రవీణ్ ఏఈఓ ప్రవీణ్ కుమార్ పలువురు ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆగవు

## - సిఐటియు

**సూర్య, హుజురాబాద్**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ధర్నాకు వెళ్లే నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తే ఉద్యమాలు ఆగవని సిఐటియు నాయకులు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఐటియు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చలో హైదరాబాద్ కార్యక్రమశీ సందర్భంగా నాయకులను అక్రమ అరెస్టులు చేశారని, ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర నాయకులు అందరిని అరెస్టు చేసి, ధర్నాను విచ్చిన్నాం చేశారని అన్నారు. న్యాయమైన కోర్కెల సాధన కోసం వెళ్తున్న వారిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తున్నామని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని అన్నారు.



# రామగిరి లో ఘనంగా చంద్రుపట్ల రాంరెడ్డి జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని మాజీ శాసనసభ్యుడు చంద్రుపట్ల రాంరెడ్డి జయంతి వేడుకలు రామగిరి మండలం లో బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి బిజెపి శ్రేణులు వారి నివాళి ఘనంగా తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు తక్షణమే అమలు చేయాలని, చంద్రుపట్ల రాంరెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో మంథని ప్రాంతానికి అనేక సేవలు చేసి, రైతు పక్షపాతిగా మరియు ప్రజల మనిషిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయనను కల్మషం లేని రాజకీయ నాయకుడిగా ప్రజలు గౌరవించినప్పటికీ, ఈ మధ్య కాలంలో భౌతికంగా దూరమయ్యడం బాధాకరమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమై, ప్రజలను మోసం చేస్తున్నారని, పేదల ఇండ్లను కూల్చడంలో పథకాలు నెరవేర్చకపోవడం, రైతులకు భరోసా ఇవ్వకపోవడం మౌలిక సమస్యగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అప్పటి నుంచి ఎన్నో స్కాంలతో దేశాన్ని బాధపెట్టిందని, రాష్ట్రంలోనూ ఈ పార్టీ కనుమరుగవుతుందని అన్నారు. అనంతరం తహసీల్దార్ కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, పట్టణ అధ్యక్షుడు చిదురాల శివ, కార్యదర్శి కొత్త కమలాకర్, బిఎంఎస్ నాయకులు ఎండి.జానీ, ఓబీసీ అధ్యక్షుడు మైదా సందీప్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ముక్కెర మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# నారీ శ్రమశక్తి అవార్డు-2026" అవార్డు గ్రహీత నవ్యశ్రీ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జాతీయ "నారీ శ్రమశక్తి అవార్డు-2026" కార్యక్రమంలో సింగరేణి నుంచి ఒకే ఒక మహిళ, ఏఆర్ టిపి గా పనిచేసే నవ్యశ్రీ నారీ శ్రమ శక్తి అవార్డు పొందడం గౌరవంగా నిలిచిందని రెస్క్యూ సూపరింటెండెంట్ గంట రాజేందర్ రెడ్డి, ఆర్జీ-3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్ అన్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న సందర్భంగా ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. నవ్యశ్రీ కృషి, సమర్థత మరియు మహిళల సాధికారతకు ప్రతీకలుగా ఈ అవార్డు లభించిందన్నారు. ఈ ఘనత సింగరేణి మహిళలందరికీ ప్రేరణగా నిలుస్తుందని, ఇంకా ఎక్కువ మంది మహిళలు వివిధ రంగాల్లో స్ఫూర్తిగా ముందడుగు వేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మందుబాబులకు కోర్ట్ షాక్..

## - 49 మందికి భారీ జరిమానా

**సూర్య, వేములవాడ:**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ 49 మంది మందుబాబులకు శిక్ష విధించినట్లు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ తెలిపారు. వేములవాడ పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా,35 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన,14 మందికి ఒక్కొక్కరికి 4000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు పేర్కొన్నారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి, వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# హరీష్ రావు ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబును విమర్శించడం మానుకోవాలి

## - తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్

**సూర్య కోరుట్ల రూరల్**



బాధ్యత లేని, చేతకాని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను చంద్రబాబుకు తాకట్టు పెట్టారని బీఆర్ఎస్ శాసన సభాపక్ష ఉపనేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యల పట్ల కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన చంద్రబాబు నాయుడును విమర్శించడం హరీశ్ రావుకు తగదన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న మీ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అసత్య ప్రచారాలకు పాల్పడితే రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మరోసారి విమర్శిస్తే ఊరుకునేది లేదని హరీష్ రావును హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు ఎండి రఫియోద్దీన్, కొక్కుల మహాదేవ్, నరహరి, బాదాం మోహన్, తెలుగు మహిళా నాయకురాలు దివ్య, జ్యోతి, శాంత, రాణి, లక్ష్మీ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో అండగా పీఎం కిసాన్ మాన్ ధన్

**సూర్య జగిత్యాల అర్బన్**



దేశం లోని వృద్ధ రైతులకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019లో పీఎం కిసాన్ మాన్ ధన్ యోజన పథకం ప్రారంభించింది. అయితే చాలా మంది రైతులు ఇట్టి భీమా పథకం గురించి తెలియక ఉపయోగించు కోవడం లేదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పీఎం కిసాన్ మాన్ ధన్ పథకం ప్రయోజనాలు సమాచారం కోసం తెలిపారు. 18ఏళ్ల నుంచి 40ఏళ్ల మధ్య వయసు, అయిదు ఎకరాల లోపు భూమి కలిగి ఉండాలి. సమీపంలోని మీ సేవ, సి ఎస్ సి కేంద్రాల్లో ఆధార్, బ్యాంక్ ఖాతా, నామినీ వివరాలతో ఆన్ లైన్లో నమోదు చేసుకోవాలి. ప్రతి నెల రైతు బ్యాంకు ఖాతా నుంచి ప్రీమియం ఆటోమెటిక్ చెల్లింపు జరుగుతుంది. పథకంలో చేరే వయసు ను బట్టి రైతు ప్రతి నెల రూ. 55నుంచి రూ. 200వరకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.అంతే మొత్తం లో కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది. 18 ఏళ్ల వయసు వారు రూ. 55,20 ఏళ్లకు రూ. 61,25 ఏళ్ల కు రూ. 80,30ఏళ్ల కు రూ. 110,35 ఏళ్ల కు రూ. 150,35-40 ఏళ్ల లోపు వారు రూ.200 చొప్పున ప్రతి నెల ప్రీమియం చెల్లించాలిసి ఉంటుంది. 60ఏళ్ల వరకు ప్రీమియం చెల్లించిన తరువాత 61వ ఏడాదిలోకి ప్రవేశించగానే ప్రతి నెలా రూ. 3వేల పెన్షన్ వస్తుంది. పింఛన్ పొందుతున్న రైతు మరణిస్తే నామినీకి 50శాతం అంటే నెలకు రూ. 1500 చొప్పున అందుతుంది. అనర్హులు :ఆదాయం పన్ను చెల్లింపుదారులు,జాతీయ పింఛను పథకం,ఈ ఎస్ ఐ,ఈ పి ఎఫ్ వో లేదా ఇతర ప్రభుత్వ పథకాల్లో సభ్యులు గా ఉన్న వారు అనర్హులని హరి అశోక్ కుమార్ వివరించారు.

# ఎమ్మెల్యే మందుల సామ్యూల్ బ్రాహ్మణులకు, హిందువులకు క్షమాపణ చెప్పాలి

## -బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారథి

**సూర్య, సెంటినరీ కాలనీ**

వేదమంత్రాలను అవమానించిన ఎమ్మెల్యే మందుల సామ్యూల్ బ్రాహ్మణులకు, హిందువులకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారథి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వేదమంత్రాలను తిట్లుగా అభివర్ణిస్తూ అవహేళనాత్మకంగా మాట్లాడిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ వాఖ్యలు అత్యంత బాధాకరమైనవి, అసహ్యకరమైనవన్నారు. ఈ వ్యాఖ్యలు మంత్రాలు చదివిన బ్రాహ్మణులతో పాటు హిందువుల మనోభావాలను గాయ పరిచేవిగా ఉన్నాయని, వీటిని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య పరంగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వేల సంవత్సరాలుగా ఈ దేశపు నాగరికతకు దిక్సూచిగా నిలిచిన వేదమంత్రాలను తిట్లుగా చిత్రీకరించడం వారి అవివేకం మాత్రమే కాదు, కోట్లాది హిందువుల విశ్వాసాలను కించపరచే చర్య అని అన్నారు. కులపరంగా, దళిత వర్గానికి



చెందిన వ్యక్తిగా, రాజ్యాంగం కల్పించిన రిజర్వే షన్ ద్వారా ఎమ్మెల్యేగా పదవి పొందిన సామ్యూల్ క్రైస్తవ మతాన్ని అను సరించే పేరు పెట్టుకుని, హిందూ సంప్రదాయాలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని, ఎమ్మెల్యే మందుల శామ్యూల్ బ్రాహ్మణులకు మరియు హిందువులకు క్షమాపణలు చెప్పి తన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా అవగాహన

**సూర్య-గోదావరిఖని**




'99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' లో భాగంగా గోదావరిఖని పీజీ కాలేజీలో బుధవారం "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, రామగుండం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సైంటిస్ట్ ఇ.కనకజ్యోతి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే హానికారక ప్రభావాలను విద్యార్థులకు చెప్పుకొచ్చారు. ప్లాస్టిక్ కారణంగా భూమి, నీరు, జీవ వ్యవస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయని, దీనిని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత గుర్తు చేశారు. రోజువారీ జీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అనుసరించాల్సిన మార్గాలను విద్యార్థులకు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో యువత ముఖ్య పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ప్లాస్టిక్ నిషేధంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం విద్యార్థులతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరాకరించే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డా. ఇ.మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, ఎన్‌సీసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## పోలీస్ కళా బృందం వారిచే రంగసాగర్ లో అవగాహన

**సూర్య, బీర్పూర్**



జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బీర్పూర్ మండలం లోని రంగ సాగర్ గ్రామంలో పోలీస్ కళా బృందం వారు జానపద కళా రూపా లు, నాటకాలు, పాటల రూపం లో ప్రజల లో అవగాహన కల్పించారు. మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే నష్టాలు, ట్రాఫిక్ నియమాలు , సామాజిక రుగ్మతలు మరియు సి సి కెమెరా ల వల్ల లాభాలు పై ప్రజల్లో అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ బీర్పూర్ రాజు, రంగసాగర్ గ్రామ సర్పంచ్ సాగర్ పోలీస్ కళాబృందం , పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ తనిఖీ చేసిన తహశీల్దార్

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మోడల్ స్కూల్‌ను తహశీల్దార్ వరలక్ష్మీ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ప్రత్యేకంగా మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించిన ఆమె, వంటగదిని సందర్శించి ఆహారం నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం గురించి వివరాలు తెలుసు కుని, పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని సిబ్బందికి సూచించారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థుల అభ్యాస స్థాయిని అంచనా వేసిన తహ శీల్దార్, పాఠశాలలో ఉన్న లోపాలను వెంటనే సరిచేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయలో జూపిటర్ విద్యార్థి ప్రతిభా జ్యోతి

## జూలపల్లి కీర్తి పెంచిన అయాన్స్ చంద్ర

### -ఎంఈఓ సరస్వతి

**సూర్య, జూలపల్లి**



మండల కేంద్రంలోని జూపిటర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఎలిగేటి అయాన్స్ చంద్ర, నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి చొప్పదండి నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి ఎంపిక కావడం ద్వారా విశిష్ట ఘనత సాధించాడు. తాజాగా వెలువడిన నవోదయ ఫలితాల్లో ప్రతిభ సాధించడం జూలపల్లి మండలానికి గర్వకారణంగా మారింది. 2026-27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక పరీక్షలో అయాన్స్ చంద్ర కృషి, పట్టుదల, లక్ష్యసాధన దృక్పథంతో విజయం సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. గ్రామీణ నేపథ్యంలో ఉన్నప్పటికీ, ఉన్నత లక్ష్యాలను సాధించ వచ్చని అయాన్స్ చంద్ర విజయం రుజువు చేసింది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి సరస్వతి విద్యార్థిని అభినందిస్తూ,భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.జూపిటర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అందె కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థి విజయానికి పాఠశాల ఉపాధ్యాయుల సమర్థ మార్గదర్శకత్వం,తల్లిదండ్రుల నిబద్ధత, విద్యార్థి కృషి సమన్వయం కారణమని తెలిపారు.అలాగే పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, గ్రామ ప్రజలు ఈ విజయాన్ని హర్షిస్తూ, అయాన్స్ చంద్ర భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిం చారు. ఈ విజయం జూలపల్లి మండల విద్యా రంగానికి ప్రేరణగా నిలిచింది.

## నేత్రదానం చేసిన గుండా సత్తయ్య

## కుటుంబానికి అభినందన పత్రం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన గుండా సత్తయ్య మృతి చెందిన నేపథ్యంలో, వారి కుటుంబ సభ్యులు మహత్తర సేవగా నేత్రదానం నిర్వహించి మానవతా విలువలను చాటారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదాశయ ఫౌండేషన్ సభ్యులు గుండా సత్తయ్య కుటుంబానికి అభినందన పత్రాన్ని అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు సదాశయ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించాయి. కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయమని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా ఇద్దరికి చూపు అందించే గొప్ప అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ద్వాదశ కార్యక్రమం సందర్భంగా గుండా సత్తయ్య కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని అందజేసి, వారి సేవాభావాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్‌పూర్ సెక్రటరీ నల్లవెల్లి శంకర్, ముల్కూరు శ్రీనివాస్, కాటం సత్యం, ముత్యాల శ్రీనివాస్, చంటి, సర్పంచ్ కుమార్, ఉప సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవాణి కళాశాలలో ముందస్తు ఉగాది సంబరాలు

**సూర్య, సుల్తానాబాద్**



సుల్తానాబాద్ లోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల లో ముందస్తు ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి, భక్ష్యాలు తయారు చేయడం వంటివి అతిథులను ఆకర్షించాయి. తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ ను ఏర్పాటు చేయగా ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల వంటకాలను తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించారు. విద్యార్థిని విద్యార్థులు కళాశాలకు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఎస్సీ ఎంపీసీఎస్ రెండవ సంవత్సర విద్యార్థి రాజ్ కుమార్ కథాకళి గెటప్ అదేవిధంగా బీకాం రెండవ సంవత్సర విద్యార్థి రంజిత్ తెలంగాణ యుద్ధ నౌక గద్దర్ గెటప్ అందరిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, డైరెక్టర్ రేకులపల్లి శశాంక సుష్మ మాట్లాడుతూ ఈ తరం విద్యార్థులు మన సాంప్రదాయాలను పాటించాలని తెలుపుతూ, మన పాత తరం వంటకాలను మర్చిపోకూడదని వాటిలో మన ఆరోగ్యానికి ఉపయోగపడే చాలా పోషక విలువలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ, ప్రిన్సిపల్ బండారి కమలాకర్ ,బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగణన కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



జనగణన 2027 కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్‌పై నిర్వహించిన మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు.జనగణనలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని, తప్పుడు సమాచారం అందించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్యుమ రేటర్లు శిక్షణలో తెలిపిన అంశాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, డేటా సేకరణలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జనగణన ద్వారా దేశ అభివృద్ధి ప్రణాళికలకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు లభిస్తాయని పేర్కొన్నారు. మే 11 నుంచి కార్యక్రమం ప్రారంభం కావచ్చని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

## రోడ్లపై చెత్త వేస్తే భారీ జరిమానా..

### -పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హెచ్చరిక

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



పట్టణంలోని రోడ్లపై ఇష్టాను సారంగా చెత్త వేసి అపరిశుభ్రం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని రంగంపల్లి వద్ద గల ఒక టైల్స్ & సానిటరీ షాపు యజమానికి రోడ్డుపై చెత్త వేసినందుకు గాను రూ. 10,000 భారీ జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దుకాణదారులు, ప్రజలు తమ వద్ద ఉన్న చెత్తను రోడ్లపై పడేయకుండా, మున్సిపల్ సిబ్బందికి అందించి స్వచ్ఛ పెద్దపల్లి నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపై చెత్త వేస్తే మున్ముందు మరిన్ని కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, వార్డ్ ఆఫీసర్ వసీం తదితరులు పాల్గొన్నారు.